RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 282 | మంగళవారం 13 - 05 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

# ఆపరేషన్ సిందూర్ సక్సెస్!



- పాక్ భూభాగంలో నష్టానికి బాధ్యత వారి ఆర్మీదే
- ఆపరేషన్ సిందూర్‌పై రక్షణ అధికారుల మీడియా సమావేశం
- ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనట్లు వెల్లడి
- ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు స్పష్టం
- పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను రక్షణశాఖ అధికారులు ప్రదర్శించారు

ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని రక్షణ శాఖ అధికారుల వెల్లడించారు. ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. పాక్ భూభాగంలో నష్టానికి బాధ్యత వారి ఆర్మీదేని పేర్కొన్నారు. ఈ మేరకు ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను రక్షణశాఖ అధికారులు ప్రదర్శించారు.

ఉగ్రవాదంపైనే మన పోరు: ఏకే భారతి

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనాలు, క్షిపణులను సమర్థవంతంగా అడ్డుకున్నట్లు ఎయిర్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. తమ పోరు ఉగ్రవాదం, ఉగ్రవాద మౌలిక సదుపాయాలపైనేనని తెలిపారు. అయితే ఉగ్రవాదులకు మద్దతునిచ్చేందుకు పాక్ రంగంలోకి దిగి భారీ నష్టాన్ని మూటగట్టుకున్నట్లు తెలిపారు. పాకిస్థాన్ వైపు నుంచి జరిగిన దాడులను సమర్థంగా తిప్పికొట్టామని, మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని తెలిపారు.గగనతల రక్షణ వ్యవస్థలో - మిగతా 2 లో

# ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు



- ★ గిరిజన సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ★ న్యాయసమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణకుచర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి
- ★ ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు న్యాయం చేసేందుకే 2000లో జీవో నంబర్ 3 తెచ్చామని అన్నారు

ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు న్యాయం చేసేందుకే 2000లో జీవో నంబర్ 3 తెచ్చామని అన్నారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నంబర్ 3ని పునరుద్దరణ చేయడానికి చర్యలు చేపడతామని వెల్లడించారు.సుప్రీంకోర్టు - మిగతా 2 లో

## మన మహిళల సిందూరం తుడిచివేసిన వారికి బుద్ధి చెప్పడానికే 'ఆపరేషన్ సిందూర్'



# ఓ వైపు భారీ వర్షాలు మరోవైపు వేడి గాలులు

**దేశ ప్రజలకు ఐఎండీ హెచ్చరిక!**

- మే 12-15 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం- ఐఎండీ వెల్లడి
- ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు
- మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, ఒడిశా,ఝార్కండ్ రాష్ట్రాల్లో వేడి గాలులు



భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా పలు చోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటే, మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరుగా వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే రానున్న మూడు రోజుల పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిస్తే, మరోవైపు వేడి గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఐఎండీ అంచనా ప్రకారం మే 12 నుంచి 15 వరకు ఉరుములు మెరుపులతో పాటు - మిగతా 2 లో

# తాజ్‌మహల్‌పై ఎటాక్ అంటూ ఫేక్ ప్రచారం



- ★ మంటలు వస్తున్నట్లు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో వీడియో!
- ★ తాజ్‌మహల్‌పై పాకిస్థాన్ వైమానికి దాడి జరిపిందని తప్పుడు ప్రచారం
- ★ ఏఐతో వీడియో క్రియేట్ చేసి వ్యాప్తి
- ★ రంగంలోకి దిగిన పోలీసులు
- ★ ఫేక్ వీడియో తయారు చేసిన నిందితుడి కోసం గాలింపు చర్యలు

# ముగిసిన భారత్, పాకిస్థాన్ డీజీఎంఓల సంప్రదింపులు



- డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయి భేటీ
- హాట్‌లైన్ ద్వారా మాట్లాడుకున్న రాజీవ్ ఘయ్, కాశిఫ్ చౌదరి
- వాస్తవానికి మధ్యాహ్నం 12 గంటలకు జరగాల్సిన చర్చలు, సాయంత్రానికి
- చర్చల్లో ప్రస్తావనకు వచ్చిన అంశాలపై ఉత్కంఠ!

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడదెబ్బతో రైతు మృతి



- మహబూబాబాద్ జిల్లాలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడదెబ్బతో గుగులోతు కిషన్ రైతు మృతి
- రైతు మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్
- ఇది ముమ్మాటికీ ముఖ్యమంత్రి చేసిన హత్యే అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు

## భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని నివారించా

- అణుయుద్ధం జరిగితే లక్షలమందిప్రాణాలు పోయేవి
- ప్రస్తుతం మేం భారత్‌తో చర్చలు జరుపుతున్నాం
- పాకిస్థాన్‌తోనూ త్వరలో చర్చలు జరపబోతున్నాం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



# హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారండి..

- సాఫ్ట్‌వేర్ లైఫ్,సైన్సెస్‌ఇంకా అనేక రంగాల్లో జీసీసీకు హబ్‌గా హైదరాబాద్
- సొనాటా సాఫ్ట్ వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 2025లో దావోస్‌లో రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టిన నంబర్ 1 రాష్ట్రంగా తెలంగాణ



హైదరాబాద్ మహానగరం సాఫ్ట్‌వేర్ రంగంలో, లైఫ్ సైన్సెస్ రంగంలో ఇంకా అనేక రంగాల్లో జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కు హబ్‌గా మారిందని, అలాగే రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు.

నానక్ రామ్ గూడ సొనాటా సాఫ్ట్ వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించుకున్న సందర్భంగా యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు.

నెంబర్ 1 రాష్ట్రంగా...

హైదరాబాద్ - మిగతా 2 లో

# ఆర్మీకి లక్ష రూపాయలు అందజేసిన విప్ తనయుడు బీర్ల శివమణి

**శాలువాతో సన్మానించిన కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేన న్యూస్, మీ 12 :** చిన్నప్పటి నుంచి కిడ్డీ బ్యాంకులో దాచుకున్న లక్ష రూపాయలను, బీర్ల శివమణి భారత సైన్యం కు కలెక్టర్ హనుమంతరావు ద్వారా అందజేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి అనిత, తన కుమారుడితో కలెక్టర్ కార్యాలయం కు వచ్చి అందజేశారు. శివమణి సహాయానికి కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ,ఇంత చిన్న వయసులోనే సేవ గుణం ఉండటం గొప్ప విషయమని కలెక్టర్ హనుమంతరావు శాలువా కప్పి అభినందించారు. సేవా గుణములు తండ్రికి తగ్గ తనయుడు అంటూ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు, నాయకులు కరతాల ధ్వనులు చేశారు.

# పూర్వ విద్యార్థుల 20 ఏళ్ల ఆత్మీయ కలయిక



**తెలంగాణ సేన శాలిగౌరారం మే 11 :** ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. శాలిగౌరారం మండలం మాధవరం (కాలన్) జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ లో చదువుకున్న 2005 - 2006 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం శాలిగౌరారంలోని మాధారం కాలన్ గ్రామంలోని పాఠశాలలో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత 15 రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు ఎవరు వేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉన్నటువంటి వారు తోటి స్నేహితులకు మంచి చెడు అన్నిట్లో ముందంజలో ఉండేలా స్నేహభావాన్ని చాటాలని నిర్ణయించుకున్నారు.

# వాల్టా చట్టాన్ని కఠినతరం చేయాలి

**బోర్ వేసేందుకు అనుమతి తప్పనిసరి**

**వినియోగించిన నీటిని ఇంకింప చేసేందుకు సోక్ పిట్ల నిర్మాణం తక్షణం చేపట్టాలి**

**సంబంధిత అధికారులను ఆదేశించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 12 :** వాల్టా చట్టాన్ని కఠినతరం చేయాలని సంబంధిత అధికారులను , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి భూగర్భ జల శాఖ అధికారి జ్యోతి కుమార్ ,సంబంధిత శాఖల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూగర్భ జలాల వినియోగంపై అవగాహన అవసరం అని సంబంధిత శాఖలు ను అప్రమత్తం కావాలని సూచించారు. వృధా నీటిని అరికట్టాలి అని,భూగర్భ జలాల తీరును సంబంధిత శాఖ అధికారి వివరించారు. సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... నీటి వినియోగంపై అవగాహన అవసం మని భూగర్భ జలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వృధా చేయరాదన్నారు.అలాగే వినియోగించుకున్న నీటిని ఇంకింప చేసేందుకు, సోక్ పిట్ల నిర్మాణం తక్షణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.బోర్ వేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మోహన్ రావ్ ప్రజా ట్రస్ట్ చైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్



**ముధోల్ మే 12 (తెలంగాణ సేన న్యూస్):** ముధోల్ మండల కేంద్రానికి చెందిన అజర్ ఇటీవల కరెంటు షార్ట్ సర్క్యూట్ తో మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబాన్ని మోహన్ రావ్ ప్రజా ట్రస్ట్ చైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ నివాసానికి వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి కష్టకాలంలో తన వంతుగా సహాయం చేయాలనే ఉద్యేశం తో మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల చెక్కును అందించారు. అధైర్యపడవద్దు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.వీరి వెంట స్థానిక నాయకులు, తదితరులు వున్నారు.

# నిర్మల్ బుద్ధ విహార్‌లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ / మే 12 ( తెలంగాణసేన న్యూస్ ) జిల్లా ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీ నగర్ లో గల బుద్ధ విహార్ లో బుద్ధ పూర్ణిమ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం రోజు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కి బుద్ధ విహార కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, పూలదండలు వేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కి బుద్ధ విహార్ కమిటీ సభ్యులు కొన్ని సమస్యల్ని వివరించారు. వాటికి స్పందించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మీ సమస్యల్ని తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, వారి నాయకులు పాల్గొన్నారు.

# బోరిగాం గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ



**ముధోల్ / మే 12 ( తెలంగాణసేన న్యూస్ ) జిల్లా ప్రతినిధి :** ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో సోమవారం రోజు ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. సోమవారం రోజు బుద్ధ పూర్ణిమ సందర్భంగా బుద్ధుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న వర్గంపై, ఇంకొక వర్గం వారు రాళ్లతో దాడి చేయడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ ఏర్పడింది. ఇందులో కొందరికి గాయాలు కాగా బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను సముదాయించారు. నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏ ఎస్ పి అవినాష్ కుమార్, ముధోల్ సిఐ మల్లేష్, పోలీస్ సిబ్బంది ఇరు వర్గాలను చెదరగొట్టి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల అక్కడ ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహాన్ని తొలగించడం జరిగింది.

# మోడీ విధానాలను వ్యతిరేకించండి

**కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ కై సమ్మెను జయప్రదం చేయాలి**

**సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 11 :** మోడీ విధానాలను వ్యతిరేకించాలి అంటూ సి ఐ టి యు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు పిలుపునిచ్చారు.ఆదివారం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో మాట్లాడారు.సమావేశానికి పరమేష్ అధ్యక్షత వహించారు. మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల పర్మినెంట్ చేయాలని ఈనెల 20 వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలి అని తెలిపారు. పాండు మాట్లాడుతూ సంవత్సరాలుగా మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు రెగ్యులర్ చేయడం లేదని, పట్టణాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న కార్మికుల పట్ల కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా అమలు చేయడం లేదని ,బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టు కార్పొరేట్ విధానాలను అమలు చేస్తూ , ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీపరం చేస్తూ ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నదని విమర్శించారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా ,కనీస వేతనాలు చెల్లించకుండా , వెట్టి చాకిరి చేయించుకుంటూ, భవిష్యత్తు మీద ఎన్నో ఆశలతో పని చేస్తూ, పోరాడి సాధించుకున్న ఈఎస్ఐ ,పిఎఫ్ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి అంటూ, మహిళా కార్మికుల సౌకర్యాలు కల్పించి, అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల వల్ల వేతనాలు సరిపడక అనేక ఇబ్బందులు జరుగుతున్నాయని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనం చెల్లించాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని మహిళా కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శియు మాయ కృష్ణ, పట్టణ కన్వీనర్ గందమల్ల మాతయ్య, నాయకులు యాదగిరి ,రవి, కొండయ్య ,రాజయ్య, యాదమ్మ, శ్యామల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు. బిజెపి ప్రభుత్వం ఏళ్ల తరబడిగా మున్సిపల్ పట్టణాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న మున్సిపల్ కాంటాక్ట్ కార్యక్రమం లో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా అమలు చేయడం లేదని కార్మిక చట్టాలు అమలు చేయకుండా కనీస విత్తనాలు చెల్లించకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నదని ఎన్నో ఆశలతో పనిచేస్తూ ఉన్నారని పోరాడి సాధించుకున్న ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మహిళా కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని అధికారుల వేధింపులు ఆపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

# తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్ ఘనంగా జన్మదిన వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్ :** శేర్లింగంపల్లి నియోజకవర్గం జన్మదిన వేడుక..తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు యాదవ మహాసభ సలహాదారు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులుబేరి రామచంద్ర యాదవ్ గారి జన్మదిన వేడుకను నేతాజీ నగర్ ఉపాధ్యక్షులు రాయుడు, బీసీ ఫెడరేషన్, నేతాజీ నగర్ కాలనీ సంక్షేమసంఘం, నేతాజీ నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం విశేషం.నేతాజీ నగర్ గుల్మోహర్ పార్క్ బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బేరి రామ్ చంద్ర యాదవ్ జన్మదిన వేడుకను ధూమ్ ధామ్ గా ఘనంగా జరుపుకోవడం సంతోష దాయకం. పండుగ వాతావరణములో అందరూ హ్యాపీ హ్యాపీ బర్త్డే రామ్ చందర్ భాయ్ హ్యాపీ బర్త్డే రామచంద్ర అన్న హ్యాపీ బర్త్డే అధ్యక్ష...నినాదాలతో కేరింతలతో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ యువజనలు పెద్దలు కాలనీవాసులు అభిమానులు అందరూ కేరింతలు కొడుతూ పెద్ద కేక్ ను ఘనంగా కట్ చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, ముదిరాజ్ ప్రత్యేకంగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో నూరేళ్ల చల్లగా బ్రతికి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ సమాజ సేవ చేయాలనివారు ఆశీర్వదిస్తూ వేడుకలో పాల్గొన్నారు.యువజన సంఘం అధ్యక్షులు సైదులు యాదవ్, కార్యవర్గం ఆధ్వర్యంలో అందరూ పాల్గొని శాలువాలతో బొకేలతో సత్కరిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. యువజన సంఘం కార్యవర్గ సభ్యులు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. యూనివర్సిటీ సీనియర్ ఉద్యోగి నరసింహ యాదవ్ శాలువతో సత్కరించారు. నేతాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు గారు శాలువాలతో సత్కరించి బోకేసమర్పించి అభిమానం చాటుకున్నారు.సైదులు చంద్రశేఖర్ యాదవ్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్న వారంతా శాలువాలతో సత్కరించారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తన అభిమానిని శాలువాతో సన్మానం చేసి మాట్లాడడం జరిగింది. భేరి రామచంద్ర యాదవ్ చిన్న స్థాయి నుండి వచ్చి యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగాను యాదవ మహాసభలో ఉపాధ్యక్షుడిగాను బీసీ సంక్షేమసంఘం ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యక్షు లు గాను ప్రస్తుతం బీసీ ఫెడరేషన్ బీసీ ఐక్యవేదిక ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగాను దినదినాభివృద్ధి చెంది సమావేశంలో సమాజంలో గొప్ప విషయం. ముఖ్యంగా యాదవ సమాజానికి కాకుండా బీసీల అందరికీ సేవ చేయడం సమంజసం అని ఆయన భావించడం వర్ణనకు అతీతం నేతాజీ నగర్ కాలనీలో అధ్యక్షునిగా సమస్యల పరిష్కారంలో అంత ఎత్తుకు ఎదిగినందుకు సంతోషం వ్యక్తపరుస్తూ ధన్యవాదాలు తెలియడం జరిగింది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు వందేళ్లు చల్లగా బ్రతికి సమాజంలో మంచి పేరు తెచ్చుకొని త్యాగమూర్తి గా వెలుగు వెలిగాలని ఆశీర్వదించడం జరిగింది.ఈ జన్మ దిన వేడుకల్లో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు గారి ఆధ్వర్యంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ సీనియర్ ఉద్యోగి సెంట్రల్ యూనివర్సిటీ నరసింహ యాదవ్, కే రాము యాదవ్, వెంకట్ మేస్త్రి, రాజేష్, కిరణ్, కుమార్, కృష్ణ గౌడ్, కిరణ్ ముదిరాజ్, రాజు పద్మశాలి, శివసాగర్, రాజేష్ నాయక్, యువజన విభాగం అధ్యక్షులు డీజే భవన్, బాలరాజ్ సాగర్, భరత్, విజయ్, అశోక్, యువజన సంఘం సభ్యులు అభిమానులు అందరూ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు ఆత్మ సాక్షిగా తెలుపుకోవడం జరిగింది.

# పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు

**తరాలు మారిన తలరాతలు మారడం లేదు**
**పచ్చని పల్లెలను కాపాడుకుందాం..**
**సీనియర్ పాత్రికేయులు ఈర్ల గణేష్**



**లోకేశ్వరం,మే 12 (తెలంగాణ సేన న్యూస్) :** పల్లెటూరు అంటేనే జీవితం, ఆనందాయక ప్రకృతి సోయగాలు,అందమైన జీవనం,పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం, గడిచిన తరాల పల్లె ప్రజలు, భేదాభిప్రాయాల కంటే బంధాలు,బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు.కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది.కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు,ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటువడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది.ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాం. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు.చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం...మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం.కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి.పల్లె రాజకీయాలు,చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి.పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు,కార్యకర్తల కొట్లాటలు,ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి.పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు,అతని కింద చిన్న నాయకులు..వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు..వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ రక్షలు పెరుగుతున్నాయి.ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ,ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు,పేదలు సంక్షేమ పథకాలకు దూరమవు తున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు.వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుం టున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపో తున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం..గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం..వృద్ధులకు గౌరవం లభించడం. .ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం,ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు వేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు.ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది,కానీ,అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి.పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు.కానీ,గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి ,గ్రామాన్నిబతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది.ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి, పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి.. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# భూములను సాగులోకి తేలేక పోతే ఎర్ర జెండాలు పాతి పేదలకు పంచుతాం

**రొడ్డ అంజయ్య స్ఫూర్తితో భూ ఉద్యమాలను కొనసాగిస్తాం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 12 :** నిరుపయోగంగా ఉన్న భూములను సాగులోకి తేలేక పోతే ,ఎర్ర జెండాలు పాతి పేదలకు పంచుతాం అని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు ఎండి జహంగీర్ హెచ్చరించారు. సోమవారం చౌటుప్పల్ పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో, కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3 వ వర్ధంతి సందర్భంగా ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.అమరజీవి కామ్రేడ్ రొడ్డ స్ఫూర్తితో పేదలకు ప్రభుత్వ భూములు దక్కే వరకు భూ ఉద్యమాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో " భూమి ఉపాధిహామీ - పాలకుల వైఖరి " పై సదస్సు జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహంగీర్ మాట్లాడుతూ ,నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు కొన సాగాయని ఆ పోరాటాలలో కామ్రేడు అంజయ్య కీలక పాత్ర పోషించారని తెలిపారు. భూస్వాముల భూములను పేదలకు భూ పంపిణీ ఎర్రజెండా నాయకత్వంలో చేశామని గుర్తు చేశారు. నేటి పాలకులు మళ్లీ భూములను పరిశ్రమల , వెంచర్లు, వ్యవసాయ క్షేత్రాలు, తోటల పేరులతో వందలాది ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. పంటలు పండించి ప్రజల జీవనోపాధికి ఉపయోగ పడవలసిన వందల ఎకరాలు భూములను పడవ పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్క్స్ పేదలందరికీ భూములు పంపిణీ జరగాలని జగ్ చెప్పాడని వారి స్ఫూర్తితో జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసే విధంగా, భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాడాలని జహంగీర్ కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ, కామ్రేడ్ రొడ్డ అంజన్న చిన్నతనంలోనే ఎర్రజెండా రాజకీయాలకు ఆకర్షితులై, కూలీ, భూమి, ఉపాధి కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని శ్లాఘించారు. పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తి వేయాలనె కుట్ర కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. కొత్త జీవోలు తెచ్చి 100 రోజుల పనిని 50 రోజులకు తగ్గించాలని చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ రూ .600 ఇచ్చి, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి పేదలను ఆదుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకుంటున్న ప్రతి వ్యక్తికి జాబ్ కార్డు ఇవ్వాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. పాషా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరి కిష్టయ్య, ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి గోశిక కరుణాకర్ లు ప్రసంగించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ గుంటోజి శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కుకుట్ల చొక్కా కుమారి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, నాయకులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, కొండే శ్రీశైలం, కందాల రవిందర్ రెడ్డి, అంతటి అశోక్, పొట్ట శ్రీను, జక్కిడి రమణారెడ్డి, తిగుల్ల శ్రీనివాస్, మీసాల శ్రీను, ఆదిముల నందీశ్వర్, మానే సాలయ్య, ఎర్ర శ్రీకాంత్, కాసం వెంకటేష్, రొడ్డ బగత్, రొడ్డ రాములమ్మ, కొంతం శ్రీనివాస్ రెడ్డి, యాట బాలరాజు, యాట ముత్యాలు, ఈ.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 12 :** బి ఎన్ తిమ్మాపూర్ లో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పోలేరమ్మ దేవాలయ కమిటి ఆధ్వర్యం లో కన్నుల పండగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధగురువు మహదేవ్ శక్తి సంస్థాను శ్రీ శివరాజయోగి కృష్ణ స్వామీజీ హజరయ్యారు. అనంతరం గురుప్రాణ లింగ దీక్ష, గురుపదేశం చేశారు. వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి సనాతన ధర్మం ప్రతి ఒక్క హిందువుకు అర్థమయ్యేలా ప్రచారం చేస్తూ ఈరోజు బిఎన్ తిమ్మాపురం గ్రామం లో శ్రీ వీరబ్రహ్మం ఆలయంలో జగద్గురు మహాయోగి సిద్ధపురుషులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గోవిందమాంబ ల కళ్యాణం కు నన్ను పిలిచినందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు మన తెలుగువారు కావడం మనకు ఎంతో అదృష్టం అన్నారు. ఎన్నో సంవత్సరాలు సాధించిన దీక్ష శక్తిని వారి యొక్క సిద్ధిని మనకు అందించారు. ఈనాడు జరిగే ఎన్నో విపత్తులు ఆనాడే మనకు తెలియజేసిన సిద్ధగురు బ్రహ్మం అని కొనియాడారు. వారి యొక్క యోగ విద్యలను ఈనాడు ఇక్కడ తిమ్మాపురం గ్రామంలో బ్రహ్మంగారి ఆలయంలో అందరికీ మన సనాత ధర్మం గురించి వివరించి గడపగడపకు మహాదేవుడు శివలింగాన్ని ఇవ్వడం జరిగింది. పూజ ఎలా చేయాలో అనే విధానాన్ని సామాన్య మానవులు కూడా ఎలా చేయాలో ఇక్కడ చెప్పడం జరిగింది అని అన్నారు. అలాగే గత నాలుగు సంవత్సరాలుగా మేము చేస్తున్న ఈ యొక్క కోటిలింగాలను కోటి మందికి ఇచ్చి ఈ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరికి వివరించి లింగాలను వితరణ చేసినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఆలయ ట్రస్టు మాట్లాడుతూ మేము పిలిచిన వెంటనే శివరాజ యోగి కృష్ణ స్వామీజీ భక్తులను ఆశీర్వదించారు.

# బ్యాంకులు ధ్రువీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## ఎస్ బి ఐ బ్యాంకును ఆకస్మికంగా తనిఖీ చేసి ధ్రువీకరణ పురోగతిని పరిశీలన కలెక్టర్ హనుమంతరావు.



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేనా న్యూస్ ,మే 12 :** రాజీవ్ యువ వికాసం లక్ష్యాలను, బ్యాంకులు ధ్రువీకరణ, త్వరితగతిన పూర్తి చేయాలని, కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.సోమవారం సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించి లక్ష్యాలను సాధించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలని గొప్ప సంకల్ప బలంతో, రాజీవ్ యువ వికాసానికి శ్రీకారం చుట్టింది అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం తో ఈ పథకానికి బలాన్ని చేకూర్చాలని జిల్లా యంత్రాంగం సన్నద్ధమయింది అని , అధికారులు బ్యాంకుల బాట పట్టాలన్నారు.అనుకున్నదే తడవుగా పథకం అమలు చేయడమే లక్ష్యంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలన చేస్తూ, అర్హులను ఎంపిక చేసి రుణాల అందించాలని ,జీవన ప్రగతి పెంచాలని, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మండల ప్రత్యేక అధికారుల కు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.అంతేకాకుండా ఎల్‌డీఎం కె. శివరామకృష్ణ తో కలిసి భువనగిరి ఎస్‌బీఐ స్టేషన్ రోడ్ బ్రాంచ్‌ను ఆకస్మికంగా సందర్శించారు.రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పై బ్యాంకర్ ల ధృవీకరణ పురోగతిని పరిశీలించారు. బ్రాంచ్ మేనేజర్ అశోక్ సాయిని ధృవీకరణ ప్రక్రియను, అత్యవసర ప్రాతిపదికన త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.అలాగే, ఎస్‌బీఐ ప్రాంతీయ కార్యాలయానికి కూడా అన్ని శాఖలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.అంతకుముందు కలెక్టర్ బ్యాంకర్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులుమరియు మున్సిపల్ కమిషనర్ ల తో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు, బ్యాంక్ శాఖలను సందర్శించి, దరఖాస్తుదారుల క్రెడిట్ నివేదికలను ధృవీకరించడంలో బ్యాంకులకు అవసరమైన సిబ్బందిని ఇవ్వాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.

# సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం

## 99 వేల మంది నిరక్షరాస్యులు ప్రణాళిక పరంగా 21 వేల మంది తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

## జిల్లా వయోజన విద్య , సంబంధిత శాఖల సమన్వయ సమావేశంలో సమీక్షించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరా రెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 12 :** సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యంగా, సంబంధిత అధికారులు పనిచేయాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా వయోజన విద్య ,సంబంధిత శాఖల సమన్వయ సమావేశంలో సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకోవాలి అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలో, మహిళల అక్షరాస్యత పెరగాలన్నారు.అందుకు ప్రణాళిక పరంగా కృషి చేయాలన్నారు.ముందుగా ట్యూటర్లను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని,తద్వారా జిల్లా , మండల , గ్రామ స్థాయిలలోనూ కమిటీలు ఏర్పాటు చేసి ట్యూటర్ ల చే శిక్షణ ఇప్పించాలని అంచె లంచలుగా నిరక్షరాస్యత ను రూపుమాపాలని సూచించారు.జిల్లాలో సుమారు 99 వేల మంది నిరక్షరాస్యులు ఉన్నట్టు నివేదిక ఉన్నందున, 21 వేల మంది అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు.ఉల్లాస్ యాప్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని,ఎన్ ఐ సి పి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వయోజన విద్య ఉపసంచాలకులు మమత, విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఉల్లాస్ జిల్లా సభ్యులు కృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు బాలాజీ, డిపిఎంలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం




**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన లో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఘనంగా నర్సుల దినోత్సవం నిర్వహించి నర్సులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.ఎం.వో .డాక్టర్ రాము హాజరై మాట్లాడుతూ నర్సుల సేవలు చాలా ప్రధానమైనవని రోగులకు ఒక తల్లిగా ఒక చెల్లిగా ఒక అక్కగా ,రోగిని చీదరించుకోకుండా, వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, నిస్వార్థ సేవతో ఆప్త మిత్రులుగా సేవలందించుటలో ఆదర్శప్రాయులనిఅన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, డాక్టర్ అనిత, డీజిఓ సూర్య ప్రకాష్, అనస్థీషియా నర్సింగ్ సూపర్డెంట్ స్వరూప రాణి, సువర్ణ ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి, మోహన్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ మహారాజ్, భాను, హెడ్ నర్సెస్ విజయలక్ష్మి, నిర్మల, జగదాంబ, వకుళాదేవి, నర్సింగ్ ఆఫీసర్స్ రాజేశ్వరి స్వాతి, శారద ,శశికళ, షాహిన్, రాజేష్, మేరి పుష్పలతా, నజీర్. ల్యాబ్ టెక్నీషియన్ శ్రీలత, జోసఫ్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఎక్స్ టెక్నీషియన్ జావీద్, వైద్య సిబ్బంది, పారామెడికల్ స్టాఫ్ శానిటేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అవకాశం ఇస్తే ప్రజా ప్రతినిధిగా సేవలందిస్తా

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు విద్యారంగంలో అనుకున్న లక్ష్యం చేరాను

## ప్రాణం ఉన్నంతవరకు పేదల పెన్నిధి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడల్లోనే నడుస్తా

## జన్మదినం సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ రాపోలు ప్రభాకర్ తో ప్రత్యేక ఇంటర్వ్యూ



**చండూరు, తెలంగాణ సేన:** ప్రజలు అవకాశం ఇస్తే ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడ్ శ్రీనివాసులు వెల్లడించారు. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా (14.05.2025) చండూరు కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాపోలు ప్రభాకర్ తో ముఖాముఖిగా మాట్లాడారు. పాఠశాలను స్థాపించి విద్యారంగంలో తాను అనుకున్న లక్ష్యాన్ని చేరానన్నారు. ఈ ఏడాది వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన గుడిసె అమూల్య శ్రీ 590 మార్కులు సాధించింది అన్నారు. దీంతో తాము జిల్లా మొదటి ర్యాంకుతో పాటు రాష్ట్రస్థాయిలో ర్యాంక్ పొందామని ఆనందం వ్యక్తం చేశారు. 100% ప్రథమ శ్రేణిలో విద్యార్థులు ఉత్తీర్ణత చెందారని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న నూతన విద్యా విధానానికి తాము సంసిద్ధంగా ఉన్నామన్నారు. రాబోవు రోజుల్లో మాకు మేమే పోటీగా......స్టేట్ మొదటి ర్యాంకు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. పేదల పెన్నిధి, కలియుగ దాన కర్ణుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బాటలోనే తన ప్రాణం ఉన్నంతవరకు పయనిస్తానన్నారు. సుశీలమ్మ ఫౌండేషన్ ను ఆదర్శంగా తీసుకొని గాంధీజీ ఫౌండేషన్ ను స్థాపించి 30 మంది పేదలకు ప్రతినెల నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నానన్నారు. తన సహాయం కోరి వచ్చేవారికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. తనకు ప్రజా ప్రతినిధిగా అవకాశం ఇవ్వడంపై ప్రజలే ఆలోచించుకోవాలని కోరారు.

# రక్తదానం చేసిన గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైరం రమేష్



**తెలంగాణ సేన :** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదినం సందర్భంగా గజ్వేల్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరం లో రక్తదానం చేసిన గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైరం రమేష్ అనంతరం బైరం రమేష్ మాట్లాడుతూ యూత్ ఐకాన్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదినం సందర్భంగా గజ్వేల్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమిస్తూ అందరి అభిమానం సంపాదించి కాంగ్రెస్ అధినాయకత్వం మెచ్చిన కాంగ్రెస్ యువ నాయకురాలు అంక్షారెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో ఇంకా మరెన్నో పదవులు స్వీకరించాలని కోరుకుంటూ ఆంక్షరెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు అజార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ఆసుపత్రి నిర్మించి సమాజ సేవ చేస్తాం

## రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కానుగంటి పద్మ నరసింహారెడ్డి

## కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసిన వృద్ధ దంపతులు

## దాతల స్ఫూర్తి తో ముందుకు రావాలి కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేనా న్యూస్, మే 12 :** ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ఆసుపత్రి నిర్మించి, ప్రజలకు సేవ చేస్తాం అని, వృద్ధ దంపతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కానుగంటి పద్మ నరసింహారెడ్డి లు కలెక్టర్ ను కోరారు.ఉన్న ఊరు కన్న తల్లి లాంటిది అని అంటారు ,ఆ రుణం తీర్చుకునేందుకు అందరికీ అవకాశం రాదు, వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచనతో ముందుకు వచ్చినవారు బహు కొద్ది మంది ఉంటారు. అందులో కానుగంటి పద్మ నరసింహారెడ్డి దంపతులు ముందంజలో నిలిచారు.తమ వంతు సమాజానికి సేవ చేయాలనే విశాల దృక్పథంతో కలెక్టర్ కార్యాలయానికి వచ్చి కలెక్టర్ ను స్వయంగా కలిసి తమ వంతు బాధ్యతగా సమాజానికి సేవ చేయడానికి ముందుకు వచ్చామని తెలపడంతో సందర్భంగా కలెక్టర్ వృద్ధ దంపతులిద్దరిని సన్మానిస్తూ సమాజ సేవ చేసేందుకు ముందుకు రావడం గర్వకారణంగా ఉందని, తప్పనిసరిగా సహకారం అందించ గలమని ఇదే రీతిలో పలువురు దాతలు స్ఫూర్తి నందుకొని ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ జూలకంటిరంగారెడ్డి డిమాండ్

**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పార్టీ నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దొడ్డు ధాన్యం పండించిన రైతులకు కూడా ?500బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు తరుగు పేర, తాలు పేర కింటకు 8%ఎస్త్ర% ల చొప్పున తరుగు తీస్తూ రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం భస్తకు 2%ఎస్త్ర% లు మాత్రమే తరుగు తీయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుల వద్దకు రైతులు కిరాయి వాహనాల ద్వారా ధాన్యం చెరవేస్తున్నారని , ట్రాన్స్పోర్ట్ చార్జీలు చెల్లించడం లేదని, ట్రాన్స్పోర్ట్ చార్జీలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో కల్లాలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులకు సరిపడ తార్పలిన్ పర్దాలు అందించాలని కోరారు. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి %ఎష్ట్ర% రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి , హన్మకొండ శ్రీధర్, ముంజాల సాయిలు, పార్టీ నాయకులు అక్కాపెల్లి సుధాకర్, గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, దాసరి నరేష్, నర్శిహంరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదిన వేడుకలు





**తెలంగాణ సేన** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం గజ్వేల్ లో యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు అజార్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆంక్షరెడ్డి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు, ప్రభుత్వ దవాఖాన లో అరటి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు అనంతరం పీవీ నరసింహారావు బ్లెడ్ బ్యాంక్ లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు రక్త దానం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు అజార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి పుట్టిన రోజు ఒక పండుగ రోజు అని కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూతురు అంక్షరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు ఉడే%శీ% శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్, సురేష్,బైరం రమేష్, దయ్యాల యాదగిరి, అరుణ్, శ్రవణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుడి బోధనలు అనుసరణీయం ఎమ్మెల్సీ యాదవరెడ్డి

## శ్రీ పాండవ కృష్ణ ధ్యాన క్షేత్రంలో బుద్ద పౌర్ణమి వేడుకలు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి, కోమటిబండ వద్ద గల శ్రీ పాండవ కృష్ణ ధ్యాన క్షేత్రంలో సోమవారం బుద్ద పౌర్ణమి సందర్భంగా బుద్ద పౌర్ణమి వేడుకలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ అందరికీ బుద్ద పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు, బుద్ధుని బోధనలు అనుసరణీయం అని అన్నారు,ప్రతిఒక్కరు ధ్యానం పైన శ్రద్ధ వహించాలని,ధ్యానం వల్ల శక్తి,మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు,చక్కటి వాతావరణంలో కొలువైన శ్రీ పాండవ కృష్ణ ధ్యాన క్షేత్రం ఆహ్లాదకరంగా ఉందని, అన్నారు ధ్యాన క్షేత్రం నిర్వాహకులను అభినందించారు, అనంతరం ధ్యానక్షేత్రం స్థలదాతలు కర్నాల కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, కుమారస్వామి, నర్సింలు, బాలరెడ్డి,రాజిరెడ్డి, టీచర్ సత్యనారాయణ,బ్రహ్మచారి, వేణు , బాల కిషన్,ప్రశాంత్,కర్నాల కుటుంబ సభ్యులు, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రవీణ్, మోహన్ బాబు,పిరమిడ్ మాస్టర్స్ ,తదితరులు పాల్గొన్నారు.

# ముదురుతున్న ఈటూరు ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం

## న్నాడు ప్రజా భవన్ లో నేడు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు



**నాగారం ,తెలంగాణ సేన :** నాగారం:మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ ఎంపిక వ్యవహారం రోజు రోజుకు ముదురుతూనే ఉంది. ఈ నెల 2 న హైదరాబాద్ ప్రజా భవన్ లో ఫిర్యాదు చేసిన గ్రామ వాసి పేరాల గోపి నిన్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పహార్ గారికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఈటూరు గ్రామ వాసి సామాజిక ఉద్యమకారులు పేరాల గోపీ మాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలనీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేయటం సరైంది కాదు.ఎందుకంటే పార్టీ కార్యకర్తలు కేవలం వాళ్ల పార్టీకి చెందిన వాళ్ల గురించి మాత్రమే ఆలోచిస్తారు నిజంగా అర్హత కలిగిన వాళ్ల గురించి ఆలోచించరు.ఇది ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో స్పష్టంగా కనపడుతుందనీ అన్నారు. ఈటూరు గ్రామ పంచాయితీలో వంద మందికి పైగా సొంత ఇంటి స్థలం ఉండి ఇళ్ళు కట్టుకునే ఆర్థిక స్తోమత లేని వాళ్లు ఉన్నారు. వాళ్లంతా ఎన్నికలకి ముందు కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారేంటిలో ఇందిరమ్మ ఇళ్లు కూడ ఉన్నది, కాబట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సొంత ఇంటికల నెరవేరుతుందని నమ్మకంతో ఓటు వేస్తే.గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు మాత్రం ఇళ్లు ఉన్న అధికార పార్టీ కార్యకర్తలను మాత్రమే అర్హులుగా ఎంపిక చేసి అసలైన అర్హులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.పుట్టి పెరిగిన ఊరిలో సొంత ఇళ్ళు లేకపోతే ఎంతో ఇబ్బంది పడతారు.అలాంటి వారికి ఇళ్ళు ఇవ్వకుండా అర్హత లేని వాళ్ళని ముడుపులు చెల్లించే వాళ్ళని నాయకులకి బజన చేసే వాళ్ళని అర్హులుగా ఎంపిక చేయటం సరైంది కాదని అన్నారు ఈటూరు గ్రామ పంచాయితీలో ఇందిరమ్మ ఇళ్ళ ఎంపికపై మరోసారి విచారణ చేపట్టి, ఇళ్ళు ఉన్న వాళ్ళని తొలగించి,సొంత ఇంటి జాగా కలిగి ఉండి ఇళ్ళు లెని నీరు పేదలకి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని పారదర్శకంగా పని చేయని అధికారులపైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

# అక్కారంలో ఘనంగా హనుమాన్ మండల పూజ

## హనుమాన్ స్వాములకు మహా ప్రసాదం అందజేత





**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో సోమవారం మల్లప్ప పుష్పలత దంపతుల కుమారుడు పృథ్వి కుమార్ హనుమాన్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ మండల పూజ నిర్వహించి రుద్రాభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని హనుమాన్ మాల ధారణ శ్రేష్టమని హనుమాన్ మాలధారణ వల్ల కోరిన కోరికలు నెరవేడుతాయని ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు కలుగుతాయని అన్నారు, అకారం గ్రామంలో మల్లప్ప పుష్పలత దంపతుల కుమారుడు పృథ్వి కుమార్ స్వామి మండల పూజా కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి హనుమాన్ స్వాములకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణ తోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు.

# చండూరు మున్సిపాలిటీలో ధ్వజమెత్తిన మహిళలు



**చండూరు, తెలంగాణ సేన:** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని రావిరాల బజారుకు చెందిన మహిళలు నీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చండూరు మున్సిపాలిటీలో అధికారులపై ధ్వజమెత్తారు. వీధి నల్లాలు రాక వారం రోజులు కావస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క వీధి లో నల్లాలు వస్తున్నప్పటికీ తమ వీధిలోని నల్లాలు మాత్రమే రావడం లేదంటూ తెలిపారు. రాత్రి వేళల్లో నల్లాల వదులుతున్నారని అవి కూడా ధార తక్కువ రావడంతో తెల్లవారులు జాగారం కాయల్సి వస్తుందంటూ తెలిపారు. తమ వీధిలో గ్రామపంచాయతీ బోర్ ఒకటి ఖాళీగా ఉందని దానికి మోటార్ అమర్చాలని అలాగే లింకు పైపులైన్లు ఏర్పాటు చేసి వీధి నల్లాలు 24 గంటలు వచ్చేలా చూడాలని కోరారు. ఇందుకు అధికారులు స్పందిస్తూ వీధి నల్లాలకు వచ్చే ఒక మోటార్ కు విద్యుత్ సమస్య ఉందని అలాగే భూగర్భ జలాలు ఎండిపోయి తక్కువ పోస్తున్నాయని తెలిపారు. పై అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతవరకు నీటి ట్యాంకర్ల పంపించి నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# వెంకటగిరి లక్ష్మీ నరసింహుడి వివాహ వేడుకలలో ప్రభుత్వ విప్ దంపతులు




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 12 :** వెంకటగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం లో,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి అనిత లో పాల్గొన్నారు.తుర్కపల్లి మండలం వెంకటాపురం లో, స్వయంభు గా వెలసి కొలువైన నారసింహుడు కళ్యాణ మహోత్సవం కన్నుల పండగగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఐలయ్య బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత లు కళ్యాణ తంతును వీక్షించారు. పురోహితులు,పండితులు వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ, కన్యాదానం ,జీలకర్ర బెల్లం, వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు విప్ దంపతులకు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా శాలువా కప్పి లడ్డూ ప్రసాదముల ను అందజేశారు.

**వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్**

ఆలేరు నియోజకవర్గ గుండాల మండలం, సుద్దాల గ్రామం శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని కళ్యాణ తంతును వీక్షించి వేద పండితుల ఆశీర్వచనం పొంది తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# చండూరు మున్సిపాలిలో దిక్కులేకుండా పోయిన డిజిటల్ సైన్



**చండూరు, తెలంగాణ సేన :** చండూరు మున్సిపాలిటీలో కమిషనర్ కు చెందిన డిజిటల్ సైన్ లేకపోవడంతో ధ్రువపత్రాల జారీ నిలిచిపోయింది. కమిషనర్ మున్వర్ అలీ బదిలీపై వెళ్లడంతో గత నెల 16న పుష్పలత ఇన్చార్జి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. కాగా నేటి వరకు డిజిటల్ సైన్ రాకపోవడంతో డెత్, బర్త్ ధ్రువ పత్రాల జారి, మ్యూటేషన్, ఇంటి నెంబర్ల జారీ వంటివి నిలిచిపోయాయి. వీటి కోసం ప్రజలు కార్యాలయం చుట్టూ తిరిగు తున్నారు. డిజిటల్ సైన్ ఏర్పాటులో నిర్లక్ష్యం వీడి వెంటనే ధ్రువపత్రాలు జారీ చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 13 - 05 - 2025

## బట్టలు గ్యాస్ స్టౌపై మరకలు సులువుగా వదలట్లేదా చిటికెలో మాయం చేసే చిట్కా ఇదిగో



వంట చేసేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు వంటగది మురికిగా మారడం షరా మామూలే. ముఖ్యంగా వంటగదిలోని గ్యాస్ స్టవ్ మురికిగా మారడం, బట్టలపై నూనె, ఇతర ఆహార మరకలు కనిపించడం సర్వసాధారణం. అయితే వీటిని డిటర్జెంట్‌తో ఎంత రుద్దినా ఒక్కోసారి మరకలు ఓ పట్టాన వదలవు. దీంతో గృహిణులు ప్రతిసారి.. మీరు ఎంత శుభ్రంగా ఉంచినా, వంట చేసేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు వంటగది మురికిగా మారడం షరా మామూలే. ముఖ్యంగా వంటగదిలోని గ్యాస్ స్టవ్ మురికిగా మారడం, బట్టలపై నూనె, ఇతర ఆహార మరకలు కనిపించడం సర్వసాధారణం. అయితే వీటిని డిటర్జెంట్‌తో ఎంత రుద్దినా ఒక్కోసారి మరకలు ఓ పట్టాన వదలవు. దీంతో గృహిణులు ప్రతిసారి వంట చేసిన తర్వాత గ్యాస్ స్టవ్‌పై పేరుగు పోయిన మురికి ఎంత శుభ్రం చేసినా వదలడం లేదని తెగ హైరానా పడిపోతుంటారు. అయితే ఈ కింది చిట్కాలను అనుసరించడం ద్వారా మరకలను సులభంగా తొలగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఎలాగంటే..

**బట్టలపై మరకలు,గ్యాస్ స్టవ్ మురికిని తొలగించడానికి ఉపయోగపడే చిట్కాలు ఇవే..**

జీన్స్ నుంచి మరకలు, గ్యాస్ స్టవ్‌ల నుంచి మురికి, ఇస్త్రీ బోర్డుల నుంచి మరకలను సులభంగా ఎలా తొలగించాలో చిట్కాలను అందించే ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో మరకలు వదిలించే సింపుల్ చిట్కాలు చూసేయండి.

**ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్.. ఎప్పటి వరకంటే?**

జీన్స్ మీద మరకలు ఉంటే, వాటిని స్క్రబ్ చేయడానికి డిటర్జెంట్ ఉపయోగించే బదులు, మరకలు ఉన్న ప్రదేశంలో కొద్దిగా బేకింగ్ సోడాను అప్లై చేసి, పైన సాదా కాగితాన్ని ఉంచి, ఇస్త్రీ బోర్డుతో కొద్దిగా వేడి చేయడం ద్వారా మరకను సులభంగా తొలగించవచ్చు. గ్యాస్ స్టవ్ మీద గ్రీజు లేదా ఇతర మురికి ఉంటే, దానిపై సబ్బు నీరు పోసి, స్క్రబ్బర్ తో సున్నితంగా రుద్దడం ద్వారా మురికిని తొలగించవచ్చు. ఇస్త్రీ చేసేటప్పుడు ఫాబ్రిక్ రంగు ఇస్త్రీ బోర్డుకు అంటుకుంటే, ఇస్త్రీ బోర్డును కొద్దిగా వేడి చేసి, మరకపై ఆస్ప్రిన్ టాబ్లెట్‌ను రుద్దడం ద్వారా మరకను సులభంగా తొలగించవచ్చు. ఈ చిట్కాలను అనుసరించడం ద్వారా మరకలు, ధూళిని సులభంగా తొలగించవచ్చు.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

## తల్లికి ప్రేమను చాటే అద్భుత బహుమతులు మదర్స్ డేకుబెస్ట్ గిఫ్ట్ ఐడియాలు ఇవే



ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు మించింది మనిషికి ఏదీ లేదు. ఏ తల్లి అయినా తన బిడ్డ భవిష్యత్ బాగా ఉండాలని కోరుకుంటుంది. ఈ నేపథ్యంలో మరో రెండు రోజుల్లో మదర్స్ డే జరగనుంది. ఈ మదర్స్ డే రోజున తమ తల్లులకు మరుపురాని బహుమతులు ఇవ్వాలని చాలా మంది అనుకుంటారు. ఈ నేపథ్యంలో మదర్స్ డే రోజు తల్లులకు గిఫ్ట్ ఇవ్వడానికి బెస్ట్ గిఫ్ట్ ఐడియాల గురించి ఓ సారి తెలుసుకుందాం. అమెరికా, భారతదేశం, కెనడా, యూరప్‌లోని ఎక్కువ భాగంతో సహా అనేక దేశాల్లో మే 11, 2025 ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం మే నెలలో రెండో ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ రోజును పురస్కరించుకుని పిల్లలకు తమ తల్లులకు మంచి బహుమతులు ఇస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు బడ్జెట్ ఫ్రెండ్లీ బహుమతులతోనే అమ్మను సంతోష పెట్టే బహుమతుల కోసం ఎక్కువగా ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ది బెస్ట్ 5 గిఫ్ట్ ఐడియాలపై ఓ లుక్కేద్దాం.

**డిజిటల్ ఫోటో ఫ్రేమ్**

మనకు తల్లితో ఉన్న అనుబంధాన్ని ఇప్పటికే చాలా వరకు ఫొటోల్లో నిక్షిప్తం చేసుకుంటూ ఉంటాం. ఈ అన్ని ఫోటోలను కలిపి డిజిటల్ ఫ్రేమ్‌గా లేదా షేర్డ్ ఆన్‌లైన్ ఆల్బమ్‌గా తయారు చేయండి. భౌతిక ఫోటోల మాదిరిగా కాకుండా ఈ ఆన్‌లైన్ ఆల్బమ్ ఆమెతో గడిపిన సంతోష సమయాన్ని గుర్తు చేస్తూంటుంది.

**పూలుజి**

మీరు మీ తల్లికి దూరంగా ఉంటే ఆమె ఉండే ప్రాంతానికి సమీపంలోని పూల వ్యాపారులు లేదా ఆన్‌లైన్ సేవల ద్వారా అదే రోజు డెలివరీ అయ్యేలా ఆమెకు ఇష్టమైన పూలతో బొకే పంపితే సర్ప్రైజింగ్ గిఫ్ట్‌లా ఉంటుంది. ఇండోర్ ప్లాంట్ లేదా ఆమెకు ఇష్టమైన రంగు పూలను ఇవ్వడం ద్వారా సంతోషపెట్టవచ్చు.

**మొబైల్ ఛార్జింగ్‌కి ఎంత విద్యుత్ ఖర్చు అవుతుందో మీకు తెలుసా..?**

**ఈ-కార్ట్ గిఫ్ట్**

ఆమెకు ఇష్టమైన వస్తువులను అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి సైట్స్‌లో ఆర్డర్ చేసి వాటితో పాటు ఈ-గిఫ్ట్ కార్డుతో ఆమె శుభాకాంక్షలు తెలపవచ్చు. లేదా ఆమె ఇష్టమైన భోజన డెలివరీ లేదా దుస్తుల యాప్ కోసం వోచర్‌లను వెంటనే ఈ-మెయిల్ చేయడం ద్వారా ఆమెకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకునేలా చేయవచ్చు.


**వీడియో మెసేజ్**

మీ తల్లి మీకు ఎంత స్పెషల్? ఆవిడంటే మీకు ఎంత ఇష్టం అనే విషయాలను చెబుతూ ఓ లెటర్ రాసి ఆమెకు ఇవ్వడంతో పాటు వీడియో సందేశాన్ని ఆమెకు చూపండి. ఎందుకుంటే గిఫ్ట్ షాప్స్‌లో దొరికే లెటర్స్ కంటే స్వ దస్తూరితో రాసిన లెటర్‌ను ఆమెకు అపూరమైనదిగా ఉంటుంది.

**తల్లితో సమయం గడపడం**

మదర్స్ డే రోజు మొత్తం మీ సమయాన్ని మొత్తం ఆమెకే కేటాయించండి. అది ఆమెకు మరుపురాని బహుమతిగా ఉంటుంది. ఆమెతో కలిసి సినిమా చూడటం, వాకింగ్‌కు వెళ్లడం లేదా టీ లేదా కాఫీ తాగుతూ సమయం గడపాలి. ఆమెను పని చేయనివ్వకుండా ఆ రోజు పని మొత్తం మీరే చేయడానికి ప్రయత్నించడం ఉత్తమం

## పగలా రాత్రా ఏ టైంలో స్నానం చేస్తే ఆరోగ్యానికి మేల



మంచి ఆరోగ్యానికి స్నానం చాలా అవసరం. స్నానం శరీరాన్ని శుభ్రపరచడమే కాకుండా మనసును కూడా ప్రశాంతపరుస్తుంది. కానీ చాలా మంది ఉదయం స్నానం చేస్తారు. మరి కొంతమంది రాత్రిపూట స్నానం చేస్తారు. భారతీయులుగా మనం ఎక్కువగా ఉదయం స్నానం చేయడానికి ఇష్టపడతాం. కానీ చైనా, జపాన్, కొరియా వంటి దేశాల్లో.. ప్రతి ఒక్కరికీ ప్రతిరోజూ స్నానం చేసే అలవాటు ఉంటుంది. మంచి ఆరోగ్యానికి స్నానం చాలా అవసరం. స్నానం శరీరాన్ని శుభ్రపరచడమే కాకుండా మనసును కూడా ప్రశాంతపరుస్తుంది. కానీ చాలా మంది ఉదయం స్నానం చేస్తారు. మరి కొంతమంది రాత్రిపూట స్నానం చేస్తారు. భారతీయులుగా మనం ఎక్కువగా ఉదయం స్నానం చేయడానికి ఇష్టపడతాం. కానీ చైనా, జపాన్, కొరియా వంటి దేశాల్లో రాత్రిపూట స్నానాలు చేసే అలవాటు ఉంది. కానీ ఈ రెండింటిలో ఏది మంచిదో మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

**రాత్రిపూట స్నానం చేయడం మంచిదా?**

సాధారణంగా చాలా మంది సాయంత్రం లేదా రాత్రి పూట స్నానం చేస్తారు. ఇలా చేయడం వల్ల రోజులో శరీరంపై పేరుకుపోయిన టాక్సిన్స్, మురికి పూర్తిగా తొలగిపోతాయి. అలాగే, వారికి రాత్రిపూట విశ్రాంతి అవసరం కాబట్టి, బాగా నిద్రపోవడానికి ఇలా చేస్తారు. దీనివల్ల ఒత్తిడి తగ్గుతుందని చాలా మంది నమ్ముతారు. ముఖ్యంగా చైనా వంటి దేశం.. తేమతో కూడిన, ఉష్ణమండల ప్రాంతం. కాబట్టి ఇక్కడి ప్రజలకు ఎక్కువగా చెమట పడుతుంది. అందుకే వారు రాత్రిపూట స్నానాలు చేయడానికి ఇష్టపడతారు. రాత్రిపూట స్నానం చేయడం మంచిదని నిపుణులు కూడా చెబుతున్నారు. రోజంతా కష్టపడి పనిచేసిన తర్వాత స్నానం చేయడం వల్ల అలసట తగ్గి బాగా నిద్రపోతుందట.

**ఎప్పుడు స్నానం చేయాలి, ఎప్పుడు చేయకూడదు?**

చాలా మంది ఉదయం,రాత్రి స్నానం చేస్తారు. ఆయుర్వేదంలో మాత్రం ఉదయం సూర్యోదయానికి ముందు, సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు స్నానం చేయడం ఉత్తమమని చెబుతుంది. అలాగే ఆయుర్వేదం ప్రకారం మధ్యాహ్నం స్నానం చేయడం మంచిది కాదు. మధ్యాహ్నం స్నానం చేయడం వల్ల అనేక వ్యాధులు వస్తాయి. ఇది మయోసైటిస్ అనే వాపుకు సంబంధించిన వ్యాధిని కలిగిస్తుందట. మధ్యాహ్నం స్నానం చేయడం వల్ల వెన్నునొప్పి, మోకాళ్ల నొప్పులు, కంటి సమస్యలు కూడా వస్తాయని నిపుణులు అంటున్నారు.

## ఆరోగ్యానికి అసలైన నియమాలు ఎప్పుడు ఎలా తింటే మంచిదో తెలుసా






పతాంజలిని స్థాపించిన యోగా గురువు బాబా రామ్‌దేవ్ బాబా. ఆచార్య బాలకృష్ణ ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రజలకు అవసరమైన ఆయుర్వేద సమాచారాన్ని కూడా అందిస్తున్నారు. ఇందులో భాగంగానే మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి సహాయపడే ఆహారానికి సంబంధించిన కొన్ని ప్రత్యేకమైన విషయాలను వివరించారు. ఆయుర్వేదం ప్రకారం సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలియజేశారు. ఆ వివరాల్లోకి వెళితే... ఆహారం, ఆరోగ్యం ఒకదానికొకటి ప్రత్యక్షంగా దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే ఆహారంలో పోషకాలు సమృద్ధిగా ఉండేలా చూసుకోవడం మాత్రమే కాదు..ఆహారానికి సంబంధించిన కొన్ని నియమాలను పాటించడం కూడా తప్పనిసరి అంటున్నారు.. పతాంజలిని స్థాపించిన యోగా గురువు బాబా రామ్‌దేవ్ బాబా. ఆచార్య బాలకృష్ణ ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రజలకు అవసరమైన ఆయుర్వేద సమాచారాన్ని కూడా అందిస్తున్నారు. ఇందులో భాగంగానే మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి సహాయపడే ఆహారానికి సంబంధించిన కొన్ని ప్రత్యేకమైన విషయాలను వివరించారు. ఆయుర్వేదం ప్రకారం సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలియజేశారు. ఆ వివరాల్లోకి వెళితే ఆరోగ్యానికి ఆహారం ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. ఆయుర్వేదం ప్రకారం ఆహారం నాణ్యత సరిగ్గా ఉండటంతో పాటు, దాని పరిమాణం, మీరు తినే పరిస్థితులు కూడా మీ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్నారు


పతంజలి వ్యవస్థాపకుడు రామ్‌దేవ్, బాల్కృష్ణ. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటం విషయానికి వస్తే, గుండె జబ్బులు, ఊబకాయం మొదలైన వాటికి భయపడి ప్రజలు నెయ్యి, నూనెతో చేసిన వాటిని తినడం మానేస్తారు. అయితే ఆయుర్వేదం మన ఆహారంలో తగినంత నెయ్యి, నూనె ఉండాలని చెబుతుంది. నూనె, నెయ్యి ఆహార రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని చెబుతున్నారు. మన శరీరం సరిగ్గా పని చేయాలంటే కొవ్వు కచ్చితంగా అవసరం అంటున్నారు. ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు ఏ,డీ,ఈ, కే లను శరీరం గ్రహించేలా చేస్తాయి. ఇవి హార్మోన్ల ఉత్పత్తికి చాలా అవసరం. ఇవన్నీ మన చర్మాన్ని, మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయని చెబుతున్నారు. ఆచార్య బాలకృష్ణ చెప్పిన వివరాల ప్రకారం.. ఎప్పుడూ తాజాగా తయారుచేసిన, వేడి ఆహారాన్ని మాత్రమే తినాలని చెబుతున్నారు. ఇటువంటి ఆహారం రుచికరంగా ఉండటమే కాకుండా పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. అలాంటి ఆహారం సులభంగా జీర్ణం అవుతుందని అంటున్నారు. నిల్వ ఉంచిన ఆహారాన్ని వేడి చేసి అస్సలు తినకూడదని అంటున్నారు. ఆహారం రుచి మాత్రమే కాదు, దాని రంగు, వాసన, వడ్డించే విధానం కూడా జీర్ణ రసాలను ప్రేరేపిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. అలాగే, భోజనం చేసేప్పుడు మీ చుట్టూ ఉన్న పర్యావరణం కూడా అంతే అనుకూలంగా ఉండాలని చెబుతున్నారు. ఆహారాన్ని బాగా వడ్డించడం ఎంత ముఖ్యమో, మీరు కూర్చుని తినే వాతావరణం ఆహ్లాదకరంగా, ప్రశాంతంగా ఉండటం కూడా అంతే ముఖ్యం. అంటున్నారు. ఇందులో పరిశుభ్రత అత్యంత ముఖ్యమైనది అంటున్నారు. ఇతరులతో కలిసి భోజనం చేయడానికి ప్రయత్నించాలని ఆయుర్వేదం చెబుతుంది. ఆహారాన్ని ఎల్లప్పుడూ ఏకాగ్రతతో తినాలి. భోజనం చేసేటప్పుడు వేరే దేనిపైనా దృష్టి పెట్టకండి. సింధూర్ నుండి బాలాకోట్ వరకు..భారత్ సత్తాను నిరూపించిన ఆపరేషన్స్ ఇకపోతే, ఆహారం తినే విధానానికి సంబంధించిన నియమాల గురించి మాట్లాడుకుంటే, ఆయుర్వేదం ప్రకారం, కాళ్లకు చెప్పులు, బూట్లు ధరించి ఎప్పుడూ తినకూడదు. ఆహారాన్ని గౌరవించడం మాత్రమే కాదు, పాదరక్షలు ధరించడం వల్ల పాదాల నుండి వేడి ఉత్పత్తి అవుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కాబట్టి ఇది చాలా ముఖ్యం. చేతులు, కాళ్ళు కడుక్కుని, తుడుచుకున్న తర్వాతే ఆహారం తీసుకోవాలి. ముందుగా ప్రకృతికి ప్రార్థన చేసి కృతజ్ఞతలు తెలియజేయాలి. తినడానికి ముందు, 2-3 సిప్స్ నీరు త్రాగండి. ఇది గొంతు మార్గాన్ని క్లియర్ చేస్తుంది. మీరు ఆహారాన్ని మరింత సులభంగా తినగలుగుతారు. ఆహారాన్ని చేతులతో తినాలి. ఇది ఆహారం పట్ల ఆసక్తిని పెంచుతుంది. అప్పుడే మీరు వేడి, చలిని ఆస్వాదిస్తారు. నేలపై సౌకర్యవంతమైన స్థితిలో కూర్చుని మాత్రమే భోజనం చేయాలని చెబుతున్నారు. కానీ, నిలబడి, నడుస్తూ తినడం సరైనది కాదని అంటున్నారు. అలాగే, తినేటప్పుడు సంతోషంగా ఉండటం కూడా ముఖ్యం. ప్రతికూల భావోద్వేగాలు జీర్ణక్రియపై చెడు ప్రభావాన్ని చూపుతాయని అంటున్నారు.. ఇది జీర్ణ రసాల స్రావాన్ని అడ్డుకుంటుందని చెబుతున్నారు. దీంతో అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. అంతేకాదు.. మీరు ఎలాంటి వ్యాధులు లేని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనుకుంటే సమయానికి ఆహారం తీసుకోవడం ఉత్తమమని ఆయుర్వేదం చెబుతోంది. ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సరైన సమయంలో క్రమం తప్పకుండా తినండి. దీనితో పాటు, గుర్తుంచుకోవలసిన మరికొన్ని విషయాలు కూడా ఉన్నాయి. మొదటిసారి తిన్న ఆహారం పూర్తిగా జీర్ణమైనప్పుడు, అంటే మీకు సరిగ్గా ఆకలిగా అనిపించడం ప్రారంభించినప్పుడు, అప్పుడు మాత్రమే ఆహారం తినండి. లేకపోతే, కడుపులో ఇప్పటికే ఉన్న జీర్ణం కాని రసం తాజా ఆహారంతో కలిసిపోతుంది. ఇది శరీర దోషాలను మరింత దిగజార్చి, మీ శరీరాన్ని వ్యాధులకు గురి చేస్తుంది. అందుకే మధ్యాహ్న భోజనం 12 నుండి 2 గంటల మధ్య తీసుకోవాలి. ఇది శరీరానికి బలాన్ని ఇస్తుంది. ఆహారం కూడా సరిగ్గా జీర్ణమవుతుంది. దీని కారణంగా అన్ని పోషకాలు లభిస్తాయి. ఆహారం నుండి శరీరానికి సరైన పోషకాలు అందేలా చూసుకోవడానికి, మీరు సరైన పరిమాణంలో తినడం ముఖ్యం. దీని కోసం, తినేటప్పుడు మీ కడుపులో మూడింట ఒక వంతు లేదా నాలుగో వంతు ఖాళీగా ఉండేలా చూసుకోవాలి. ఇది ఆహారం జీర్ణం కావడానికి సహాయపడుతుంది. వాత కదలికను కూడా నియంత్రిస్తుందని పతంజలి వ్యవస్థాపకుడు ఆచార్య బాలకృష్ణ అంటున్నారు. వీటిని మీ రోజువారీ జీవితంలో అలవాటు చేసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చునని చెబుతున్నారు.

## సింధూరం స్వచ్ఛమైనదో నకిలీదో గుర్తించేదెలా అసలు ఎలా తయారు చేస్తారంటే









కాదేదీ కల్తీకి అనర్హం అన్న సామెతను సార్థకం చేస్తూ దేశంలో అనేక వస్తువులు, నిత్యవసర వస్తువులు, తినే ఆహారం అన్నింటిలోనూ కల్తీకి తెగబడుతున్నారు కొందరు కేటుగాళ్లు. పాలు, పెరుగు, జున్ను, పండ్లు, కూరగాయలు, ఉప్పు, పప్పు, వంటనూనెలు ఇలా ఒక్కటేమిటీ.. ఈ కలికాలంలో ప్రతిదీ కల్తీమయమే. అరటి, మామిడి, బొప్పాయి వంటి పండ్లు, తియ్యటి చక్కెరలో కెమికల్స్, బెల్లం రంగు, రుచి రావడం కోసం కూడా రసాయనాలు వాడుతున్నారు. చివరకు ఆడవాళ్లు నుదుటన ధరించే సింధూరంలోనూ కల్తీ ఉంటుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మార్కెట్లో నకిలీ సిందూరం దొరుకుతుండటంతో మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అసలు, నకిలీ సిందూరాలను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి.

**1 / 5**

ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే. ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే.

**2 / 5**

ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు. ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు.

**3 / 5**

అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది. అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది.

**4 / 5**

సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు. సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది.

# రాజీవ్ యువ వికాసం పథకంకు సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తి వేయాలి

## శ్రీ సేవ అనాధాశ్రమం ప్రెసిడెంట్ మిడిదొడ్డి నరసింహ



**తొలివార్త ప్రతినిధి 12 మే :** తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ని కలిసి విన్నవించుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని మిడిదొడ్డి నరసింహ శ్రీ సేవ అనాధాశ్రమం ప్రెసిడెంట్ తీవ్రంగా ఖండించారు.సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ ఇబీసీ లలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించింది.ప్రభుత్వ నిర్ణయతో 16 లక్షల మంది నిరుద్యోగ యువత, నిరుపేదలు,దళితులు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారు.దరఖాస్తులు స్వీకారణ పూర్తి అయిన తరువాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టికొట్టడమే అవుతుంది విమర్శించారు. కనీసం 10లక్షల వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందిచలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధన ఎవ్వరి ప్రయోజనలకోసం. ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది పేదలకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదనీ అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తుందనీ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి అర్హులు అందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.


# సింధూ జలాల ఒప్పందం ఒక చర్చ



పహల్గాంలో టెర్రరిస్టులు ఏప్రిల్ 22న దాడి జరిపి 26 మంది టూరిస్టుల ప్రాణాలు తీసి పలువురిని గాయపరిచిన మరునాడు, భారత ప్రభుత్వం 65 ఏండ్ల నాటి సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించింది. పాకిస్థాన్‌తో 1960లో జరిగిన ఆ ఒప్పందం మేరకు నదీజలాలు ఆ దేశంలోకి ప్రవహించకుండా ఆపటం తన ఉద్దేశమని వివరించింది. ఇటువంటి పరిణామం ఇది మొదటిసారి కాదు, పాకిస్థాన్ మద్దతు గల టెర్రరిస్టులు 2016లో ఉడీ సెక్టార్‌లో 18 మంది భారత సైనికులను బలి తీసుకున్నప్పుడు కూడా ప్రధాని మోదీ ఇదే సింధూ ఒప్పందాన్ని దృష్టిలో ఉంచుకుంటూ, 'రక్తం, నీళ్లు కలిసి ఒకేసారి ప్రవహించజాలవ'ని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం ఉద్దేశంలో, (అ) సింధూ ఒప్పందం దేశానికి అనుకూలమైనది కాదు, (ఆ) టెర్రరిస్టులకు మద్దతునిచ్చే పాకిస్థాన్ ధూర్త ప్రవర్తనను అరికట్టేందుకు సింధూ జలాలను పాకిస్థాన్‌కు ఆపివేయవచ్చు, (ఇ) ఒప్పందాన్ని సస్పెండ్ చేసి నీటిని నిలిపినట్టయితే పాకిస్థాన్‌కు తీవ్రమైన నష్టాలు కలిగి, టెర్రరిజానికి మద్దతు మానివేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. పాకిస్థాన్ ప్రోత్సాహంతో సాగే టెర్రరిజాన్ని ఆపేందుకు ఇండియా తను చేయగలిగిందంతా చేయాలి. అయితే, ఈ సమస్యను ఎదుర్కొనేందుకు సింధూ ఒప్పందం నుంచి ఉపసంహరణ తగినంత ప్రభావం చూపగల పద్ధతేనా? సింధూ ఒప్పందంలోని ప్రధానాంశాలు ఏమిటో ముందుగా చూద్దాం. 1960లో ఒప్పందానికి ముందు 1947 నుంచి సుదీర్ఘమైన చర్చలు జరిగాయి. భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోకుండా, దేశ ప్రయోజనాల పరిరక్షణకు గట్టి చర్చలు జరపకుండా, షరతులు విధించకుండా పాకిస్థాన్‌కు ఏదీ ఉదారంగా ఇవ్వలేదు. నదికి భారతదేశం ఎగువ ప్రాంతంలో ఉన్నందున, పలు నిబంధనల రూపంలో దాదాపు తాను కోరుకున్నదంతా సాధించుకోగలిగింది. నదీజలాల పంపిణీ కాకుండా సింధూ ఉప నదులను రెండు దేశాలు పంచుకోవాలన్నది ఇండియా వైఖరి. అందుకు పాకిస్థాన్‌ను ఒప్పించటానికి ముందు పలు చర్చోపచర్చలు, తాత్కాలిక ఒప్పందాలు జరిగాయి. అంతిమంగా సంతకాలు జరిగింది నదీజలాల పంపిణీపై కాదని, సింధూ ఉప నదుల పంపిణీ గురించి అన్నది గుర్తుంచుకోవాలి. తన వైపు నుంచి పాకిస్థాన్ మరొక వైఖరితో వ్యవహరించింది. పలువురు అంతర్జాతీయ నిపుణులను తన పక్షాన నియోగించి, జలాల పంపిణీ నదీ గర్భాలవారీగా జరగాలన్నది. అంతిమంగా, భారతదేశం 1954లో చేసిన ప్రతిపాదనలు ఖరారయ్యాయి. 1960 నాటి ఒప్పందానికి ప్రాతిపదిక అయ్యాయి. అందుకు పాకిస్థాన్ నాలుగేండ్ల తర్వాత ఆమోదం తెలిపింది. అప్పుడు టెన్నెస్సీ వ్యాలీ చైర్మన్‌గా ఉండిన అమెరికన్ నిపుణుడు డేవిడ్ లిలియెంథాల్ ద్వారా ప్రపంచ బ్యాంకుకు ప్రమేయం ఏర్పడింది. ఆ విధంగా సింధూ ఒప్పందానికి దీర్ఘమైన చరిత్ర ఉన్నది. అది ఏ విధంగా చూసినా ఉత్తమమైనదే. దీనంతటికి ప్రపంచ బ్యాంకు మధ్య వర్తిత్వం వహించి, ఒప్పంద పాఠం తయారీలో పాల్గొని, సంతకం చేసి, దాని అమలు విషయమై పాకిస్థాన్‌కు హామీ కూడా ఇచ్చింది. ఒప్పందంపై 1960 సెప్టెంబర్ 19న కరాచీలో నాటి భారత ప్రధాని పండిట్ నెహ్రూ, పాకిస్థాన్ సైనిక పాలకుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఆ ఒప్పందపు పీఠిక ఈ విధంగా ఉంది. 'సింధూ నదీ వ్యవస్థ నుంచి వీలైనంత ఎక్కువ ప్రయోజనాలను సంతృప్తికరమైన రీతిలో పొందాలనే కోరిక రెండు దేశాలకూ ఒకేరీతిన ఉన్నందున, సుహృద్భావపూర్వకంగా, జల వినియోగం కోసం రెండు దేశాలకూ గల హక్కులను, బాధ్యతలను గుర్తిస్తూ ఈ ఒప్పందం జరుగుతున్నది. నిజానికి సింధూ ఒప్పందాన్ని ఆ కాలంలో నదీజలాల వివాదాలకు సంబంధించి ఒక చెప్పుకోదగ్గ ఉదాహరణగా భావించారు. వాస్తవంగా కూడా అది పలు పరీక్షలను తట్టుకొని నిలిచింది. మొత్తం 85 పేజీల నిడివి గల ఆ పత్రంలో 12 ఆర్టికల్స్, అవిగాక అనుబంధాలు, ఇతర వివరణలున్నాయి. పేర్కొనకుండా మిగిలింది ఏమీ లేదు. వీటిలోని 8వ ఆర్టికల్ ప్రకారం 'శాశ్వత సింధూ కమిషన్' (పర్మినెంట్ ఇండస్ కమిషన్) ఏర్పాటవుతుంది. దాని పాత్ర ఒప్పందం అమలయ్యేట్టు చూడటం. ఆర్టికల్ 9 ప్రకారం, రెండు దేశాల మధ్య వివాదాల పరిష్కారం జరగాలి. వివాదం తీవ్రమైన పక్షంలో కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌ను ఏర్పాటుచేయాలి. ఇండస్ కమిషన్ సమావేశాలు 2022 మే వరకు మొత్తం 118 సార్లు జరిగాయి. తర్వాత సమావేశాల నిర్వహణకు భారతదేశం అంగీకరించకపోవటంతో నిలిచిపోయాయి. ముందుగా సింధూ నది స్వరూపం గురించి రెండు మాటలు చెప్పుకోవాలంటే, దానికి అయిదు ఉప నదులున్నాయి. సట్లెజ్, బియాస్, రావి, జీలం, చినాబ్‌లతో పాటు ప్రధాన నదిని కలిపితే అది సింధూ నదీ వ్యవస్థ అవుతుంది. బ్రిటిష్ పాలన ముగిసి 1947లో దేశ విభజన జరిగే సమయానికి పంట కాలువల వ్యవస్థ ఎక్కువగా పశ్చిమ పంజాబ్‌లో అభివృద్ధి చెందింది. ఆ ప్రాంతం పాకిస్థాన్‌కు వెళ్లింది. ఆ విధంగా పాకిస్థాన్ పంట భూములు పూర్తిగా భారతదేశం నుంచి లభించే నీటిపై ఆధారపడ్డాయి. పైన ప్రస్తావించిన అమెరికన్ నిపుణుడు డేవిడ్ లిలియెంథాల్ ఈ పరిస్థితి గురించి 1951లోనే ఊహించి రాస్తూ 'పాకిస్థాన్ భూములను, ప్రజలను సజీవంగా ఉంచటానికి బదులు సర్వనాశనం చేయాలంటే భారతదేశం నీటి సరఫరాను శాశ్వతంగా ఆపివేసినందువల్ల జరిగే నష్టం ఏ సైన్యం, ఏ బాంబులు, ఏ ఫిరంగులు కూడా చేయలేవు' అన్నాడు. ఒప్పందంలో ప్రపంచబ్యాంకు పాత్ర వహించటానికి ముఖ్య కారకుడయ్యాడు. నీటి పంపిణీ నిరాటంకంగా సాగేందుకు అన్ని నదుల నుంచి కూడా నీటిని రెండు దేశాలకూ సరఫరా చేయాలని సూచించాడు. అది సమస్య తలెత్తకుండా పరిష్కారమైతే కావచ్చుగాని, అప్పటి ఇప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అందులో చాలా చిక్కులున్నాయి. అందువల్ల, ఆర్టికల్ 2, ఆర్టికల్ 3ని అనుసరించి, తూర్పు ఉప నదులైన సట్లెజ్, బియాస్, రావి ఉప నదులను భారతదేశానికి, పశ్చిమ ఉప నదులైన జీలం, చీనాబ్‌లతో పాటు సింధూ నదిని పాకిస్థాన్‌కు కేటాయించారు. అయితే, భారతదేశానికి అదనంగా కొన్ని లభించాయి. పశ్చిమ నదుల నుంచి మంచినీరు, గృహావసరాల నీరు, అప్పటికే సాగులో గల భూములకు నీరు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కోసం నీటిని నిల్వ చేసే సదుపాయం (పాకిస్థాన్ నీటి ప్రవాహాన్ని భంగపరచకుండా) అందులో ఉన్నాయి. పోతే, రెండు దేశాలు ఇంకా ఏమి చేయవచ్చు, ఏమి చేయరాదనే వివరాలు ఒప్పందంలో ఉన్నాయి. వాస్తవ దృష్టితో చెప్పాలంటే ఒప్పందం ఎవరికీ అనుకూలం గాని, ప్రతికూలం గాని కాదు. మొత్తం మీద మంచి ఒప్పందమే గాక ఇరువురి ప్రయోజనాలకు సంతృప్తికరంగానే ఉపయోగపడిందని చెప్పాలి. వివాదాలు: పాకిస్థాన్ నదికి దిగువ దేశం అయినందున ఎక్కువ ఫిర్యాదులు వారినుంచే వచ్చాయి. భారతదేశం జలాశయాలను, జలవిద్యుత్తు కేంద్రాలను నిర్మించ ప్రయత్నించినప్పుడల్లా వారు ఫిర్యాదు చేశారు. ఆ కారణంగా పథకాలు ఆలస్యం కావటం, నిర్మాణ వ్యయం పెరగటం, భారతదేశంలో అసహనం తలెత్తటం వంటివి జరిగాయి. అయితే, అటువంటి వివాదాల పరిష్కారానికి ఒప్పందంలో వివరమైన పద్ధతులున్నాయి. ఉదాహరణకు చీనాబ్ నదిపై బాగ్లీహార్ వద్ద ఆనకట్ట నిర్మించటాన్ని పాకిస్థాన్ ఆక్షేపించింది. చీనాబ్ నది పాకిస్థాన్ వాటాలోనిది. ఆ ఫిర్యాదుపై 2005లో స్విట్జర్లాండ్‌కు చెందిన తటస్థ నిపుణుడు రేమండ్ లేఫిట్ ఇచ్చిన నివేదికలో సమస్య సామరస్యపూర్వకంగా పరిష్కారమైంది. ఒప్పందంలో నిర్దేశించినట్లు, ఏ వివాదంలోనైనా తటస్థ నిపుణుడి నివేదికే అంతిమ నిర్ణయమవుతుంది. రెండు దేశాలు అందుకు కట్టుబడవలసి ఉంటుంది. ఒప్పందం నుంచి భారతదేశం ఉపసంహరించుకోగలదా?: ఉప సంహరణకు గాని, ఒప్పందం రద్దుకు గాని సింధూ నదీ ఒప్పందంలో స్పష్టమైన నిబంధనలేవీ లేవు. అయితే, ఒక ఒప్పందం నుంచి, అంగీకార ఏర్పాట్ల నుంచి నిష్క్రమించే హక్కు సాధారణంగా ఏ దేశానికైనా ఎప్పుడైనా ఉంటుంది. ప్రస్తుతం ఒప్పందం నుంచి ఉపసంహరించుకోనున్నట్టు భారత ప్రభుత్వం ఇప్పటికే పాకిస్థాన్‌కు తెలియజేసింది. ప్రస్తుత పరిస్థితిలో భారత ప్రభుత్వం ఒకవేళ ఆ మేరకు తుది నిర్ణయం తీసుకున్నట్టయితే, ఒప్పందంలోని అనుబంధం-జి లోగల ఆర్టికల్ 9 (5) ప్రకారం ఆర్బిట్రేషన్ కోర్టు నియామకానికి పాకిస్థాన్ కోరగలదని భావించవచ్చు. ఈ విచారణ తగినంత కాలం సాగుతుంది. ఆ విచారణలో పాల్గొనేందుకు ఇండియా సుముఖత చూపకపోయినా, ఒప్పందానికి హామీదారు అయిన ప్రపంచబ్యాంకు, పాకిస్థాన్ అభ్యర్థన మేరకు కోర్టును ఏర్పాటుచేయవలసి ఉంటుంది. ఇదంతా ఎట్లా జరగాలనే క్రమం ఒప్పందంలో ఉంది. తుది తీర్పునకు ముందు మధ్యంతర తీర్పు ఇవ్వగల అవకాశం కూడా ఉంది. తమ ప్రయోజనాల పరిరక్షణకు ఆ విధంగా మధ్యంతర తీర్పు ఇవ్వవలసిందిగా కోర్టును మొదటనే కోరే హక్కు ఇరుపక్షాలలో ఎవరికైనా ఉంటుంది. పాకిస్థాన్ ఆ విధంగా కోరగల అవకాశం ఉంది. అందుకు కోర్టు నిరాకరించటం తేలిక కాదు. అటువంటి మధ్యంతర తీర్పు ఇండియాకు అనుకూలం కాకపోవచ్చు. అయితే ఆ తీర్పును భారతదేశం కోరుకుంటే ఉపేక్షించి వదిలివేయవచ్చుగాని, దాని ప్రభావాలు, పర్యవసానాలు ఉంటాయి.

ముగింపు: సింధూ ఒప్పందంలో లోపాలు ఎంతమాత్రం లేవని అనలేం. కానీ, అప్పటి పరిస్థితుల్లో ఇంజినీరింగ్ రీత్యా ఉత్తమమైన ఆలోచనలు, పద్ధతులలో రూపొందించిన ఒక మంచి ఒప్పందమది. ఆ ఒప్పందం నుంచి వైదొలిగి, నీటిని నిలిపివేసి, టెర్రరిజానికి మద్దతునివ్వకుండా పాకిస్థాన్‌ను ఒత్తిడి చేయటం ప్రస్తుత భౌగోళిక-రాజకీయ పరిస్థితుల్లో సాధ్యం కాకపోవచ్చు. అలాంటి వైఖరి వల్ల భారతదేశం ఇతరత్రా చాలా కోల్పోగల అవకాశం ఉంది. అదేవిధంగా, ఒప్పందం నుంచి వైదొలగగలమని తర చూ హెచ్చరించటం, ఒక చుక్క కూడా పోనివ్వమన్న జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ తరహా హెచ్చరికలు చివరికి ఆ పని చేయకపోవటం కూ డా దేశ ప్రతిష్ఠను, విశ్వసనీయతను అంతర్జాతీయంగా నష్టపరుస్తుంది. మరొకవైపు అంతర్గతం గా దేశంలోనూ ఆ ప్రభావం ఉంటుంది. ఉదాహరణకు, దేశంలోని నదులకు ఎగువన గల రాష్ట్రాలు జల ట్రిబ్యునల్ అవార్డులకు కట్టుబడి ఉండదలచుకోనట్టయితే, తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా వ్యవహరించవచ్చు.

# దివాలాకోరు మాటలు



తెలంగాణ వెనుకబడిన ప్రాంతమనేవారు ఉమ్మడి ఏపీ రోజుల్లో. అయితే, తెలంగాణ వెనుకబడిన కాదు వెనుకవేయబడిన ప్రాంతమనేది తెలిసిందే. తెలంగాణ మొదటినుంచీ సంపన్న రాష్ట్రమనేది చరిత్రలో నమోదైన నిఖార్సయిన నిజం. కాకపోతే ఇక్కడి ఆమ్దానీ అక్కడ ఖర్చుచేయడం వల్ల తెలంగాణ నీరసించిపోయేది. నిధులు, నీళ్లు, నియామకాల్లో అన్యాయం జరుగుతున్నదని బరిగీసి కొట్లాడింది అందుకే. స్వరాష్ట్రం తెచ్చుకొని దేశం మెచ్చేటట్టు అభివృద్ధి పరచుకున్నదీ మనకు ఆ శక్తి ఉండటం వల్లనే. కేసీఆర్ దీక్షాదక్షతల ఫలితంగా మన జీఎస్డీపీ 2014-2024 మధ్య దశాబ్దకాలంలో 196 శాతం పెరిగింది. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశ జీడీపీ పెరుగుదల 134 శాతం ఉండటం గమనార్హం. ఈ దశాబ్దకాలంలోనే తలసరి ఆదాయం 2014-15లో రూ.1,24.104 నుంచి 2023-24లో రూ.3,47,299కి అంటే రెట్టింపు పైగా పెరిగింది. జాతీయ సగటు రూ.2.2 లక్షలతో పోలిస్తే ఇది ఒకటిన్నర రెట్లు ఎక్కువ. వ్యూహాత్మక పెట్టుబడులు, సంస్కరణల ఫలితంగా తెలంగాణ అంగ లు వేసిందని ఆర్థికవేత్తలు కొనియాడారు. పుస్తకాలూ రాశారు. తెలంగాణ ప్రగతి దేశానికే ఓ మోడల్‌గా నిలిచింది. సంపన్న తెలంగాణను మరింత సుసంపన్నంగా నిలబెట్టింది కేసీఆర్. అవార్డులు, రివార్డులు సాధించి పెట్టింది కేసీఆర్. పైగా ఇవన్నీ సాధించింది కేంద్రం సరైన సహకారం అందించని పరిస్థితుల్లో అనేది మరువరాదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేయలేదని కాదు, చేసింది. చేసిన అప్పులను సద్వినియోగం చేసింది. ప్రాజెక్టులు కట్టింది, వ్యవసాయాన్ని విస్తరించింది. గ్రామీణ, ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చింది. పరిశ్రమలను ప్రోత్సహించింది. ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వృద్ధిరేటు (17.93 శాతం) జాతీయ వృద్ధిరేటు (8.09 శాతం) కంటే రెట్టింపు స్థాయిలో ఉండటం బీఆర్ఎస్ ఆర్థిక విధానాలకు ఓ కితాబుగా చెప్పాలి. సంపద పెంచడం, పది మందికీ పంచ డం అనే సూత్రాన్ని నమ్మిన కేసీఆర్ తెలంగాణకు మహోజ్వల శకాన్ని సాధించిపెట్టారు. ఇది ఎవరూ కాదనలేని సత్యం. ఇందుకు కేంద్రం ఇష్టమున్నా, లేకున్నా ఇవ్వక తప్పిన అవార్డులే సాక్ష్యం. కానీ, ఇప్పుడంతా తారుమారైంది. తిట్లు, ఒట్లతో తికమక పెట్టి, హామీలు, గ్యారెంటీలంటూ గారడీ చేసి అధికారంలోకి వచ్చినవాళ్లు తమ చేతకానితనంతో రాష్ట్రాన్ని ఏడాదిన్నర కాలంలో నానాటికీ తీసికట్టు చేయించారు. ఖాళీ ఖజానా చేతికిచ్చి పోయారన్నారు. బడ్జెట్‌కు ముందు ప్రచురించే ఆర్థిక పత్రంలో వారే అంతా సజావుగా ఉందని రాసుకున్నారు. బీఆర్ఎస్ అప్పులు చేసిందని, అలా చేయడం తప్పన్నట్టుగా మాట్లాడారు. తర్వాత వాళ్లే లక్షన్నర కోట్లకు పైగా అప్పులు తెచ్చా రు. వేరేవాళ్లు చేస్తే తప్పు, వాళ్లు చేస్తే ఒప్పు అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. ఆర్థికాన్ని నడపలేని అసమర్థ పాలకుడు ఇప్పుడు బజారున పడి బీద అరుపులతో ఊదరగొడుతున్నాడు. సంపద పెంచే కిటుకు తెలియక అప్పులు పుట్టడం లేదని శోకాలు పెడుతున్నాడు. ఏం చెయ్యాలో మీరే చెప్పండని చేతులు ఎత్తేస్తున్నాడు. కాంగ్రెస్ కుటుంబపాలన వారసత్వాన్ని కొనసాగిస్తూ కుంభకోణాలకు తెరతీస్తున్నాడు. మరోవైపు దివాలా కోరు మాటలతో రాష్ట్రం పరువు తీస్తున్నాడు. అడ్డగోలు హామీలు ఇచ్చినప్పుడు తెలియదా? పేరుపేరునా దేవుళ్ల మీద ఒట్లు వేసినప్పుడు తెలియదా? ఈ వాలకం చూస్తుంటే ఎగవేతలకు, కోతలకు తెగబడేందుకు సిద్ధమవుతున్నదా సర్కారు? అనే సందేహాలు కలుగకమానవు

# అడ్డగోలు ఉచితాల అనుభవమి




మంత్రితో చెక్ పెట్టేందుకు బంటును ఓ గడి ముందుకు జరపడం చదరంగంలో వ్యూహమే. ఇది చదరంగంలోనే కాదు, ఎక్కడైనా వ్యూహమే. బొక్కసం ఖాళీ, అప్పులూ పుట్టడం లేదు, అసలు ఆదాయ వనరులే లేవని రాజు చెప్తే.. అసలు ఉచితాలనేవే దండుగ, వాటిగురించి ఆలోచించుకోవాలని ఒక మంత్రి అనడం కూడా బహుశా చెక్ పెట్టడానికి ముందు బంటును కదిపే వ్యూహమే. ఎవరు, ఎందుకు అనేది పక్కనపెడితే ఒక ఎత్తుగడ రేవంత్ రెడ్డిదైతే మరో కదలిక తుమ్మలది. ఇదిఉచితాలను రద్దు చేయాలనే ఆలోచనకు ముందు జరుగుతున్న నాటకీయ పరిణామమే అయితే ఒకరకంగా మంచిది, మరోరకంగా చెడ్డది. చేపలు పట్టడం నేర్పాలి కానీ, ఉచితంగా చేపలు ఇవ్వకూడదని భావించే సామాజికవేత్తలకు మంచిది. ఆ ఉచితాలతోనే జీవితాలను ఈడుస్తున్న బడుగులకు చెడ్డది. ఈ ఎత్తుగడ దేనికి చెక్ పెట్టడానికి? ఇస్తున్న ఉచితాలకు కోత పెట్టడానికా? ఇస్తామని చెప్పిన అనేకానేక హామీలను ఇవ్వలేం అని చెప్పడానికా? అర్థం చేసుకోవాల్సిన తలనొప్పి ప్రజలదే. కొంచెం లోతుగా ఆలోచిస్తే%% ఖజానా, ఆస్తి, అప్పుల పట్టీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల ముందు తెలియ దా? ఎవరు గెలిచినా ఎదురవబోతున్నది ఇదే దుస్థితి అని అప్పుడు అవగాహనకు రాలేదా? వచ్చినా తులం బంగారం, స్కూటీలు, పింఛ న్ల పెంపు, రైతుబంధు పెంపు, గృహిణులకు నెల బత్తెం ఇంకా చాలా తాయిలాలను ప్రకటించారా? అవి ఇవ్వలేమని చెప్పడానికి ఈ రాజు ప్రకటనా, మంత్రి వ్యాఖ్యానం ఉపోద్ఘాతాలా? అప్పుల బాధ వల్లనో, ప్రభుత్వం నడపలేకపోవడం వల్లనో ఇంకే ఇతర కారణం వల్లనో నిజంగా ఉచితాలను రద్దు చేయగల దమ్ము ప్రభుత్వాలకుంటే అది గొప్ప విషయమే. ఉచితాలనే ప్రభుత్వాలు స్వారీ చేస్తున్న నరమాం సం మరిగిన పులి లాంటివి. ప్రభుత్వాలు దిగి తే పులి స్వాహా చేస్తది. దిగకుంటే పులికి ఆహా రం దొరకదు. అప్పుడది తన మీదున్న వ్యక్తిని కిందికి తోసి మరీ తినేస్తుంది. ఈ ఆత్మబలికి ఏ ప్రభుత్వమూ సిద్ధంగా ఉండదు. ఈ ప్రహేళిక పరిష్కారానికి ఎవరో ఒకరు ధైర్యం చెయ్యడమే మార్గం. ఉచితాల పులిని వదిలించుకొని నష్టం చేసే పథకాలు కాక ప్రజలకు కావాల్సిన ఉపాధి, చౌకగా సరుకులు, ఉత్తమ విద్య, వైద్యం అందిస్తామనే నమ్మకాన్ని కలిగించే ప్రభుత్వాలు కావాలి. అది సాధ్యమా? ఈ ఉచితాల వల్ల రాష్ట్ర ఆర్థికవ్యవస్థ కుప్పకూలి ఉచితాలు కాదు గదా, అసలు ఏమీ ఇవ్వలేని దరిద్రానికి దిగజారేంత వరకూ ప్రభుత్వాలు మిన్నకుండి, ఆ తర్వాత వాటంతటవే దుక్నం కట్టేసుకునే పరిస్థితి దాపురిస్తుందేమో. అదోరకం పరిష్కారమా? ఇప్పుడు ఆ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వం నిలబడిందా? నిజమే అయితే ఆ స్థితికి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిజంగా మొండి ధైర్యం చేయగలదా? చేయడానికి సిద్ధపడుతున్నదా? అనుమానించాల్సిన పరిస్థితే మరి. ప్రభుత్వం నడపడం కేవలం గుంపు మేస్త్రి పనే అని చప్పరించేసిన మన రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం నడపడం ఆషామాషీ కాదన్న కేసీఆర్ అనే రెండు నిలువెత్తు ఉదాహరణలు ప్రజల ముందున్నా యి. అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల వలె పరుగులు తీయాలి. కానీ, అభివృద్ధితో ఓట్లు రాలవని భారతీయ పరిస్థితులు చెప్తున్నాయి. అందుకే, ఉచితాల మీదనే రాష్ట్రాలు దృష్టి పెడుతున్నాయి. ఉచిత పథకాలనేవి దీర్ఘకాలిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూపొందాలి. ప్రాజెక్టులు కట్టాలి. తాగునీరు పుష్కలంగా అందించే ఆలోచన చెయ్యాలి. రోడ్లు వెయ్యాలి. విద్యుత్తు సరఫరా పరిధిని పెంచాలి. రేపటి ఆదాయానికి ఇవ్వాల్టి ఉచితాలు కూడా కొంత దోహదపడాలి. అలా కాకుండా కేవలం పప్పుబెల్లాల పందేరంలా మన ఉచిత పథకాలున్నాయనేది నిజం. రాష్ట్రం ఏదైనా కావచ్చు. ఆరోగ్య శ్రీ ఆలోచన మంచిదే కానీ దాన్ని కార్పొరేట్ ఆస్పత్రులు కడుపారా భోంచేశాయి. ఫీజు రీ యింబర్స్‌మెంట్ పథకం ప్రైవేట్ కళాశాలకు పండుగే అయింది. ఇక రైతు భరో సా, చేయూత, దీవెన, ఆసరా, తోఫా కానుక, ఇంటింటికి రకరకాల పింఛన్లు వంటి తాయిలాలన్నీ ఫలితం ఇవ్వని వ్యయాలే కదా? ఏదో ఒక రాష్ట్ర ప్రభుత్వమో, ఏకంగా కేంద్ర ప్రభుత్వమో ఒక శుభోదయాన ఉచితాలన్నీ రద్దని ప్రకటించిందనుకుందాం. ఎవరెవరి ప్రతిస్పందనలెలా ఉంటాయి? ఇది పాలన చేతగాని ప్రభుత్వం అంటుంది ప్రతిపక్షం. ఇది ప్రజా వ్యతిరేక నిర్ణయం అంటాయి వామపక్షాలు. సంక్షేమం లేని పాలన ఆత్మలేని దేహం అం టారు ప్రతిపక్షానుకూల మేధావులు. అంద రూ కలిసి ఏకంగా ధర్నాలకు, రాస్తారోకోలకు, బంద్‌లకూ దిగిపోతారు. ఆ ప్రభుత్వాన్ని కూల్చేంతవరకూ ఉద్యమాలు ఆగవు. ఉచితాలు అనుచితాలని వీళ్లందరికీ తెలుసు. తాము అధికారంలోకి వచ్చినా ఉచితాల భారాన్ని మోయలేమనీ వీరికి తెలుసు. అయినా ఈ ఓట్ల రాజకీయ ప్రతిస్పందన మామూలే. కనుక ఏ ప్రభుత్వమూ ఉచితాల రద్దు ఆలోచన చెయ్యదు. అసలు అటువంటి ఆలోచన చెయ్యవచ్చనే సంకేతాలు కూడా ఇవ్వవు. మరిప్పుడు తెలంగాణలో వస్తున్న సంకేతాలను ప్రజలైనా, మేధావులైనా ఎలా అర్థం చేసుకోవాలి. ఏ ప్రభుత్వమైనా ప్రస్తుత ఆదాయంలో ఉద్యోగుల జీతాలు పోను మిగిలిన సొమ్ములో 35 శాతాన్ని ఇటువంటి ఉచితాల మీదనే ఖర్చు చేస్తుంది. ఇక అభివృద్ధికి నిధులెక్కడినుంచి వస్తాయి. ఈ వ్యవహారం లోటుకుదారితీస్తుంది. ప్రజలు అనవసర వ్యయాలకు అలవాటుపడతారు. ధరలు పెరుగుతాయి. దాంతో డిమాండ్ సప్లయి మధ్య దూరం పెరుగుతుంది. ద్రవ్యోల్బణం ఏర్పడి ఆర్థికవ్యవస్థను కుప్పకూలుస్తుంది. ఏ ప్రభుత్వమైనా ప్రస్తుత ఆదాయంలో ఉద్యోగుల జీతాలు పోను మిగిలిన సొమ్ములో 35 శాతాన్ని ఇటువంటి ఉచితాల మీదనే ఖర్చు చేస్తుంది. ఇక అభివృద్ధికి నిధులెక్కడి నుంచి వస్తాయి. ఈ వ్యవహారం లోటుకు దారితీస్తుంది. ప్రజలు అనవసర వ్యయాలకు అలవాటుపడతారు. ధరలు పెరుగుతాయి. దాంతో డిమాండ్, సైప్లె మధ్య దూరం పెరుగుతుంది. ద్రవ్యోల్బణం ఏర్పడి ఆర్థికవ్యవస్థను కుప్ప కూలుస్తుంది. వెనిజులా, శ్రీలంక మన కండ్లముందున్న సాక్ష్యాలు. ఉచితాలు పెరిగితే ఎవరైనా అప్పుల మార్గానికి మళ్లడం తప్ప మరో పరిష్కారం లేదు. ఆ రకంగా ప్రతి రాష్ట్రం ఒక వెనిజులా ఒక శ్రీలంక కావడానికి ఎంతో సమయం పట్టదన్నదీ నిజం. మరి మనమేం కాబోతున్నాం. తెలంగాణలో ఏం జరుగబోతున్నది. వ్యూహాలు, ఎత్తుగడలు సర్వసాధారణం. మంత్రిని బంటు చంపొచ్చు గాక, అంతమాత్రాన గెలిచినట్టు కాదు. రాజును చెక్‌మేట్ చేసినప్పుడే ఆట ముగిసినట్టు. ఇప్పటికైతే స్టేల్‌మేట్ అయినట్టే అనిపిస్తున్నది. ఏ ఎత్తుగడలో ఏం జరిగినా తమకే నష్టమని స్పష్టంగా తెలిసిన అమాయక ప్రజాపావులన్నీ డబ్బాలోంచి బిక్కుబిక్కుమంటూ

# మిగిలేది చివరి గింజే

బుచ్చిబాబు 'చివరికి మిగిలేది..' అన్నట్టుగా, రేవంత్ సర్కార్ వ్యవహరిస్తున్న తీరు మాత్రం మిగిలేది 'చివరి గింజే' అని తేలుస్తున్నది. చివరిగింజ వరకు కొంటాం.. ఆఖరి గింజను కొన్న తర్వాతే అన్నీ ముగిసినట్టు ప్రకటిస్తామని ప్రభుత్వ పెద్దలంతా ఆర్భాటం చేస్తున్నారే గానీ, మార్కెట్‌కు వచ్చిన ధాన్యానికి దిక్కు లేదు. వడ్ల కుప్ప దగ్గర పడిగాపులు కాస్తున్న రైతన్నను పట్టించుకున్న నాథుడే లేడు. అకాల వర్షాలు పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుతో ఆ చివరి గింజే మిగిలుతుందేమో అన్న అనుమానం వస్తున్నది. ఆరుగాలం పడ్డ కష్టమంతా కండ్లముందే కొట్టుకుపోతుంటే., పెండ్లాం పిల్లల గోస వరద రూపంలో కొట్టుకుపోతుంటే ఏడ్వటానికి కన్నీళ్లు లేని దుస్థితి. వడ్లు మడికట్టు దాటి, రోడ్డెక్కితే చాలు కొని తరలించేందుకు అన్నీ సమకూర్చుకున్నామని సర్కార్ పెద్దలు వరి కోతలకు ముందే విపరీతంగా మాటలతో కోటలు కట్టేశారు. అయితే ప్రభుత్వం మాటల్లో ఎంతటి ఆర్భాటం కనిపించిందో, ఆచరణలో మాత్రం అడుగు పడింది లేదు. ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా కుప్పలు తెప్పలుగా, వరదలో కొట్టుకుపోతున్న గింజలే తెలియజేస్తున్నాయి. మార్కెట్‌కో, కొనుగోలు కేంద్రానికో తరలిన ధాన్యం మాయిశ్చర్ రావడం లేదనో, మరేదో సరికాదనో.. కొనేటోళ్లంతా కుప్పను తొక్కుకుంటూ వెళ్తుంటే ఎవరిని ఏమనాలో తోచక, అలమటిస్తున్న కర్షకుడి తీరు దయనీయం. వానకాలం కోతలు, యాసంగి నార్లు పోసేయాళ్ల కాంగ్రెస్ సర్కార్ అన్నదాతకు ధాన్యం కొనుగోలు విషయం, సాగుకు చేయూతనిచ్చే ముచ్చట్లు మస్తు చెప్పింది. ఎంతైనా పండించండి, సన్నాలకు 500 బోనస్ ఇస్తాం.. అని ఆశ పెట్టి మరీ వరి సాగుకు ప్రేరేపించారు. వడ్ల గింజ కూడా తరుగు పోవద్దని, అన్నదాత ఆనందంగా ఇంటికి చేరాలని సీఎం అండ్ టీం పబ్లిసిటీ, సాగుకు యంత్రాంగం కల్పించిన ప్రేరణతో యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా భారీగా నాట్లు పడ్డాయి. దొడ్డు వడ్లు, సన్నాలు కలుపుకొని సుమారు 1.21 కోట్ల టన్నుల దిగుబడి లక్ష్యమని ప్రభుత్వం అంచనాలు కూడా వేసుకున్నది. స్వయంగా



సర్కార్ పెద్దలే హామీలిస్తుంటే తమకొచ్చిన ఇబ్బంది ఏమిటని రైతులంతా నాట్లేశారు. భారీగా దిగుబడి సాధించారు. ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తుంటే సౌకర్యాలు కల్పించడంలో మాత్రం ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. వచ్చే దిగుబడిలో ప్రైవేట్ వ్యాపారులు, మిల్లర్లు కలిపి సుమారు 50 లక్షల టన్నుల వరకు కొనుగోలు చేస్తే మిగిలిన ఆ 70 లక్షల టన్నుల వరకు కేంద్రాల ద్వారా సేకరిస్తామని అధికారులూ అంచనాలు కట్టారు. ఏప్రిల్ నెల నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇస్తున్న సర్కార్ ధాన్యమంతా తామే ఉంచుకొని దొడ్డు బియ్యాన్ని మాత్రమే కేంద్రానికి ఇస్తామని భీష్మించుకున్నది. 35 లక్షల టన్నుల బియ్యం అంటే సుమారు 50 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయిస్తామని ఎఫ్‌సీఐ ప్రకటించినా ఆ మిగిలిన 70 లక్షల టన్నుల ధాన్యం కొనే దిక్కులేని దౌర్భాగ్యం. రోజూ కురుస్తున్న వర్షాలకు ఆరబోసిన ధాన్యం వరదపాలవుతుండగా, కంటిమీద కునుకు లేని అన్నదాత కొట్టుకుపోతున్న గింజలను దోసిళ్లతో ఆపుకొనే ప్రయత్నంలో విఫలమైపోతున్నాడు. అటు ప్రకృతి పగ, ఇటు కాంగ్రెస్ సర్కార్ దగా ముందు నిలువునా నీరవుతున్నాడు. లెక్క తప్పితే మొదటికే మోసం అనే మాట మరిచినట్టుగా కనిపిస్తున్నది సర్కార్. రాష్ట్రవ్యాప్తంగా వరి సాగు ఎంత? దిగుబడి రాకడెంతా.? సమకూర్చాల్సిన అవసరాలేంటి., యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలేమిటనేది చూసుకోలేదు. అకాల వర్షాలకు అన్నదాత ఆగం కాకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్లలో ఒక విజన్‌తో ముందుకెళ్లాల్సిన తరుణంలో అలసత్వం వహిస్తున్నది. కొట్టుకుపోగా మిగిలిన చివరి గింజలు కొంటాం అన్న చందంగా వ్యవహరిస్తున్నది.

# ఆపరేషన్ 'సిందూర్'




పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన ముష్కరుల స్థావరాలపై భారత రక్షణ దళాలు అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్రదాడిలో పాకిస్థాన్ గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న శిక్షణా స్థావరాలు బూడిద కుప్పలుగా మారాయి. లక్ష్యాలను ఛేదించడంలో, శత్రు స్థావరాలను నేలమట్టం చేయడంలో మన దళాల పాటవానికి సిందూ ర్ నిలువుటద్దం పడుతున్నది. ఒకటి కాదు, రెండు కాదు ఏక కాలంలో తొమ్మిది స్థావరాలపై ఇండియా గురిపెట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ భూభాగం, ఆక్రమిత కశ్మీర్‌లోని అనేక ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమైనట్టు వార్తలు వెలువడుతున్నాయి. రక్షణ నిబంధనల రీత్యా పూర్తి సమాచారం ఇంకా బయటికి రానప్పటికీ ఉగ్రవాద మూలాలను తెగటార్చే లక్ష్యంతో ఇవి జరిగాయనేది అధికారిక సమాచారం. భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూ భాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలు లక్ష్యంగా భారత్ క్షిపణుల వర్షం కురిపించింది. మొత్తం 24 ప్రకంపనలు సంభవించినట్టు పాక్ అధికారికంగా వెల్లడించింది. అంతేకాకుండా తొలి వార్తల్లో 26 మంది మరణించినట్టు ప్రకటించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు జైషే మహమ్మద్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ స్పందన 'తేలు కుట్టిన దొంగ' తరహాలో ఉన్నది. ఆత్మరక్షణ కోసం స్పందించే హక్కు తనకున్నదని, తగిన సమయంలో దానిని ఉపయోగిస్తామని చెప్పడం మేకపోతు గాంభీర్యం తప్ప మరోటి కాదు. ఈ దాడులను ఒకరకంగా పాకిస్థాన్ తనంతట తానుగా ఆహ్వానించిందని చెప్పవచ్చు. మతోన్మాద ఉగ్రమూకలను పెంచి పోషించి, భారత్‌పై పాక్ మొదలుపెట్టిన పరోక్ష యుద్ధం చివరి ఘట్టానికి చేరుకున్నది. తప్పుచేసిన వారు శిక్ష అనుభవించక తప్పని సమయం వచ్చింది. భారత్ రక్తమోడుతుంటే రాక్షసానందం పొందిన పొరుగు నాయకత్వం పరిహారం చెల్లించుకునే రోజు రానే వచ్చింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషించినందుకు పాక్ అంతర్జాతీయంగానూ ఏకాకి అయింది. పాకిస్థాన్ విజ్ఞప్తి మేరకు రెండు రోజుల కిందట జరిగిన ఐక్యరాజ్య భద్రతా మండలి సమావేశం ఎలాంటి తీర్మానం చేయకుండానే ముగిసిపోవడం దీన్నే సూచిస్తున్నది. పైగా కశ్మీర్ సమస్యను లేవనెత్తేందుకు పాక్ జరిపిన ప్రయత్నాలు పేలవంగా తేలిపోవడమూ పొరుగు దేశ వైఫల్యాన్ని సూచిస్తున్నది. ఉగ్రవాదపు విషపు మొక్కను తన పెరడులో పెంచిపోషించిన పాక్ ప్రపంచం ముందు దోషిగా నిలబడింది. పహల్గాంలో రీతిలో అమాయకులను చంపి న దుర్మార్గులు పాక్‌లోని తమ సూత్రధారులతో ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ జరిపినట్టు రుజువులు దొరికాయని భారత విదేశాంగశాఖ తాజాగా ధృవీకరించింది. భారత్ జరిపిన దాడులకు ఇంతకన్నా బలమైన హేతువు ఏం కావాలి?

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 13 - 05 - 2025

# మార్కెట్‌లో మరో నయా ఈవీ స్కూటర్ హల్‌చల్ రూ.42 వేలకే మీ సొంతం



ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా ప్రజలు రోజువారీ పనులకు వెళ్లడానికి ఈవీ స్కూటర్లను వాడేందుకు ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఉపయోగించుకునే విధంగా కొన్ని కంపెనీలు తక్కువ ధరకే అధునాతన ఈవీలను మార్కెట్‌లో లాంచ్ చేస్తున్నాయి. ఒడిస్సే కంపెనీ కూడా తాజాగా హైఫై పేరుతో మరో ఈవీ స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. భారతదేశంలో ప్రముఖ ఈవీ స్కూటర్ తయారీదారు అయిన ఒడిస్సే మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ హైఫై పేరుతో కేవలం రూ.42 వేలకే ఓ కొత్త ఈవీ స్కూటర్‌ను లాంచ్ చేసింది. ముంబైకి చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ కంపెనీ అయిన ఒడెస్సే మే 10 నుంచి తమ డీలర్ల వద్ద ఈ స్కూటర్ కొనుగోలుకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. అలాగే ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. హైఫై స్కూటర్ లాంచ్‌పై ఒడిస్సే ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు నెమిన్ వోరా మాట్లాడుతూ తక్కువ వేగంతో వెళ్లే హైఫై స్కూటర్ పట్టణ ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకుని లాంచ్ చేశామని స్పష్టం చేశారు. ఒడిస్సే హైఫై స్కూటర్ రెండు బ్యాటరీ ఎంపికలతో లాంచ్ చేశారు. 48 వాట్స్, 60 వాట్స్ బ్యాటరీ ఎంపికలతో ఈ స్కూటర్ కొనుగోలు చేయవచ్చు. ఒడిస్సే హైఫై స్కూటర్ 250 వాట్స్ ఎలక్ట్రిక్ మోటారు ద్వారా శక్తిని పొందితుంది. ఈ స్కూటర్ కేవలం గంటకు 25 కిలో మీటర్ల గరిష్ట వేగంతో మాత్రమే వెళ్తుంది. ముఖ్యంగా పట్టణ ప్రయాణికులకు అనువుగా ఈ స్కూటర్ ఉంటుంది. ఈ స్కూటర్ అధునాతన లిథియం అయాన్, గ్రాఫేన్ బ్యాటరీ సాంకేతికతతో ఆకట్టుకుంటుంది. ఈ స్కూటర్‌ను ఓ సారి ఛార్జ్ చేస్తే 70 నుంచి 89 కిలోమీటర్ల మైలేజీను అందిస్తుంది. ఈ స్కూటర్‌ను ఫుల్ చార్జ్ చేయడానికి 4 నుంచి 8 గంటల సమయం పడుతుంది. ఈ స్కూటర్ తేలికైన, కాంపాక్ట్ నిర్మాణంతో రావడం వల్ల ట్రాఫిక్‌లో కూడా సులభంగా వెళ్లిపోవచ్చు. ఒడిస్సే ఈవీ స్కూటర్‌లో క్రూయిజ్ కంట్రోల్, ఎల్ఈడీ డిజిటల్ మీటర్, రోజువారీ అవసరాలను అనుగుణంగా విశాలమైన బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఈ స్కూటర్ ఐదు విభిన్న కలర్ వేరియంట్లలో లభిస్తుంది. రాయల్ మాట్టే బ్లూ, సిరామిక్ సిల్వర్, అరోరా మాట్టే బ్లాక్, ఫ్లేర్ రెడ్, జాడే గ్రీన్ రంగుల్లో ఈ స్కూటర్‌ను కొనుగోలు చేయవచ్చు. ఈ స్కూటర్ వీల్‌బేస్ 1325 మిమీ, గ్రౌండ్ క్లియరెన్స్ 215 మిమీగా ఉంది. ఈ స్కూటర్ బరువు కేవలం 88 కిలోలు (కర్బ్) మాత్రమే. సస్పెన్షన్ విధుల కోసం టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులు, వెనుక మోనో-షాక్ అబ్జార్బర్‌తో ఆకట్టుకుంటుంది

# ఆ పోస్టును అస్సలు నమ్మవద్దు తేల్చి చెప్పిన అధికారులు



టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రజలు తమ పనులను చాలా సులువుగా చేసుకోగలుగుతున్నారు. గతంలో రోజంతా కష్టబడి చేసే పనులు.. నేడు నిమిషాల మీద జరిగిపోతున్నాయి. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు విపరీతంగా పెరిగిపోయారు. వివిధ రకాల మోసాలతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేస్తున్నారు. ముఖ్యంగా ఏటీఎంల దగ్గర అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. వాటితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్ ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. అది నిజమేనా.. దాని వెనుక ఉన్న అసలు సంగతి ఏమిటో తెలుసుకుందాం. ఏటీటఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్ లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలామంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూర్ (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్ లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీటఎం వద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. టెక్నాలజీపై అవగాహన పెంచుకుని, దానికి అనుగుణంగా లావాదేవీలు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికతతో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్ లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒక పూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతి ఊరిలోనూ ఏటీటఎం లు వచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు. అయితే ఏటీఎం వద్ద అనేక మోసాలు జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తల పేరుతో నకిలీ పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటితో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

# ప్రయాణికులకు అలర్ట్ దేశవ్యాప్తంగా పలు ఎయిర్ పోర్టులు మూసివేత విమానాలు రద్దు



ఆపరేషన్ సిందూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. కేవలం శ్రీనగర్ మాత్రమే కాదు..పహల్‌గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత సైన్యం. అయితే అంతర్జాతీయ సరిహద్దుకు దగ్గర్లోని ఉగ్రవాదుల స్థావరాలను మాత్రమే భారత్ టార్గెట్ చేసింది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ దూరంలోని బహవల్‌పూర్‌లో ఉన్న జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం మురిడ్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ దూరంలో ఉన్న లష్కరే క్యాంప్‌పై దాడి చేసింది. అయితే ఆపరేషన్ సిందూర్‌లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# పసిడి ప్రియులకు షాక్ మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు లేటెస్ట్‌గా తులం ఎంత ఉందంటే



బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. వాస్తవానికి అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతుంటాయి. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 99వేలకు పైగా ఉంది. మే 08 2025 గురువారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. ధరలు స్వల్పంగా పెరిగాయి.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.90,760 గా ఉండగా.. 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.99,010 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,100లుగా ఉంది. పదిగ్రాముల బంగారంపై రూ.100, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..**

**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,910, 24 క్యారెట్ల ధర రూ.99,160 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.98,010 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల రేటు రూ.99,010 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

**వెండి ధరలు..**

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,11,100

విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,11,100

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.99,100

ముంబైలో రూ.99,100

బెంగళూరులో రూ.99,100

చెన్నైలో రూ.1,11,100 లుగా ఉంది.

కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# రైతులకు కేంద్రం శుభవార్త వచ్చే నెలలోనే పీఎం కిసాన్ సొమ్ము జమ



భారతదేశంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ స్కీమ్‌ను అమలు చేస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో మూడు విడతలుగా కింద రూ.6 వేలను జమ చేస్తుంది. ఈ నేపథ్యంలో పీఎం కిసాన్ 20 వాయిదాపై కేంద్రం రైతులకు శుభవార్త చెప్పింది. వచ్చే నెలలో పీఎం కిసాన్ 20 విడతను జమ చేస్తామని స్పష్టం చేసింది. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రైతులకు మద్దతు ఇస్తుంది. అలాంటి పథకం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. దీని కింద కేంద్రం మూడు విడతలుగా డీబీటీ ద్వారా అర్హత కలిగిన రైతులకు సంవత్సరానికి రూ. 6,000 అందిస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వం నాలుగు నెలల విరామంతో 19 వాయిదాలను విడుదల చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో 19వ విడతను విడుదల చేశారు. దీంతో 2.4 కోట్ల మంది మహిళా రైతులు సహా 9.8 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరింది. 18వ విడత అక్టోబర్ 2024లో విడుదలైంది మరియు 17వ విడత జూన్ 2024లో చెల్లించారు. ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద అర్హత కలిగిన రైతులకు ప్రతి నాలుగు నెలలకు రూ. 2,000 చొప్పున సంవత్సరానికి రూ. 6,000 చొప్పున అందిస్తారు. ఈ డబ్బును ప్రతి సంవత్సరం మూడు విడతలుగా అందిస్తారు. ఏప్రిల్-జూలై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి నెలల్లో ఈ నిధిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు. ఈ పథకాన్ని 2019 తాత్కాలిక బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. పీఎం కిసాన్ చివరి 19వ విడత ఫిబ్రవరిలో విడుదల చేసినందున తదుపరి విడత (20వ విడత) పీఎం కిసాన్ పథకం జూన్ 2025లో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రధానమంత్రి మోదీ దీనిని విడుదల చేస్తారు. అయితే కచ్చితమైన తేదీ, స్థలం ఇంకా ప్రకటించలేదు. కాబట్టి రైతులు అర్హతను తనిఖీ చేయడం, కేవైసీ పూర్తి చేయడం, లబ్ధిదారుల స్థితిని తనిఖీ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**మొబైల్ ఛార్జింగ్‌కి ఎంత విద్యుత్ ఖర్చు అవుతుందో మీకు తెలుసా..?**

పీఎం కిసాన్ స్టేటస్ తనిఖీ ఇలా

పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి

ఆ పేజీ కుడి వైపున ఉన్న 'మీ స్థితిని తెలుసుకోండి' ట్యాబ్‌పై క్లిక్ చేయ్యాలి.

ఫ్టీన్ నంబర్‌ను నమోదు చేసి, కాప్చా కోడ్‌ను పూరించి, 'డేటా పొందండి' ఎంపికను ఎంచుకోవాలి.

మీ బెనిఫిషరీ స్టేటస్ స్క్రీన్‌పై కనిపిస్తుంది.

# ఊపిరితిత్తుల వ్యాధులకు పతంజలి పరిష్కారం ఈ ఔషధం సర్వరోగ నివారిణి




పతంజలి శాస్త్రవేత్తలు చేసిన తాజా పరిశోధనలో, మైక్రోప్లాస్టిక్స్ వల్ల కలిగే ఊపిరితిత్తుల సమస్యలకు ఆయుర్వేద ఔషధం బ్రోంకోడిల్ ప్రభావవంతంగా ఉందని తేలింది. ఎలుకలపై నిర్వహించిన ఈ అధ్యయనం, బ్రోంకోడిల్ సైటోకిన్ విడుదలను తగ్గించి, ఊపిరితిత్తుల వాపును నివారిస్తుందని నిరూపించింది. ఈ పరిశోధన బయోమెడిసిన్ అండ్ ఫార్మకోథెరపీ జర్నల్ లో ప్రచురితమైంది. నేడు ప్రపంచం మొత్తం ప్లాస్టిక్ వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతోంది. మైక్రోప్లాస్టిక్స్ అని పిలువబడే ఈ చిన్న ప్లాస్టిక్ కణాలు ఇప్పుడు గాలి, నీరు, ఆహారంలో కనిపిస్తాయి. మనం వీటిని ప్రతిరోజూ తెలియకుండానే తింటున్నాము. ఈ కణాలు మానవ శరీరంలోకి, ముఖ్యంగా ఊపిరితిత్తులలోకి ప్రవేశించినప్పుడు, ఈ కణాలు వాపు, చికాకు, కణ సంబంధమైన నష్టం వంటి సమస్యలను కలిగిస్తాయి. ఇది ఊపిరితిత్తుల వాపు, ఎయిర్‌వే హైపర్-రెస్పాన్సివ్‌నెస్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది.

**పతంజలి పరిశోధన చేసింది**

పతంజలి శాస్త్రవేత్తలు ఎలుకలపై నిర్వహించిన తాజా పరిశోధనలో మైక్రోప్లాస్టిక్‌ల వల్ల కలిగే ఊపిరితిత్తుల పనితీరు క్షీణతను ఆయుర్వేద ఔషధం బ్రోంకోడిల్ ద్వారా చాలా వరకు నివారించవచ్చని నిర్ధారించారు. ఈ సంచలనాత్మక అధ్యయనం బ్రోంకో చికిత్స సైటోకిన్ విడుదల. ఎయిర్‌వే హైపర్-రెస్పాన్సివ్‌నెస్ వంటి మైక్రోప్లాస్టిక్-ప్రేరిత ఊపిరితిత్తుల వాపు గుర్తులను తగ్గించిందని నిర్ధారించింది. ఈ పరిశోధన ప్రపంచ ప్రఖ్యాత ఎల్సెవియర్ పబ్లికేషన్ ప్రచురించిన అంతర్జాతీయ పరిశోధన జర్నల్ బయోమెడిసిన్ అండ్ ఫార్మకోథెరపీలో ప్రచురించబడింది. ఈ సందర్భంగా ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆయుర్వేదాన్ని శాస్త్రీయంగా నిరూపించడం, ప్రపంచంలోని ప్రస్తుత ఆరోగ్య సంబంధిత సమస్యలకు పరిష్కారాలను అందించడం పతంజలి లక్ష్యమని అన్నారు. పర్యావరణ కారకాల వల్ల కలిగే వ్యాధులకు శాశ్వత జ్ఞానం, లక్ష్య పరిశోధన, ఆధార ఆధారిత వైద్యం ద్వారా పరిష్కారాలను కనుగొనడం సాధ్యమని ఈ పరిశోధన రుజువు చేస్తుంది. ఈ సందర్భంగా పతంజలి పరిశోధనా సంస్థ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ అనురాగ్ వర్ష్ణే మాట్లాడుతూ, శాశ్వత జ్ఞానం, ఆధునిక శాస్త్రాల ఈ అద్భుతమైన సంగమం మొత్తం ప్రపంచాన్ని ఆరోగ్యవంతంగా మార్చే అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని అన్నారు. ఆయుర్వేదానికి సంబంధించిన ఈ పురాతన జ్ఞానాన్ని శాస్త్రీయ ఆధారాలతో అందించడమే మా ప్రయత్నం

# ధోనీలా ఆలోచిస్తే విజయం మీదే పెట్టుబడి సమయంలో వీటిని మరువొద్దు



మహేంద్ర సింగ్ ధోనీ.. ఈ పేరు తెలియని వారు మన దేశంలో ఎవ్వరూ ఉండదు. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ను అభిమానించే వారందరికీ కూడా ధోనీ పేరు సుపరిచితమే. ఇండియన్ క్రికెట్ లో ఆయనకు ఎంతో ప్రత్యేక స్థానం ఉంది. లెజెండరీ క్రికెటర్లు కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ తర్వాత ఆటను శాసించిన నాయకుడు ధోనీ. ఆటలో సమయానికి అనుగుణంగా ఎత్తులు వేయడం, ప్రత్యర్థి బ్యాటర్లను తడబడేలా చేసి అవుట్ చేయడం, వికెట్లు వెనకాల మెరుపు వేగంతో స్టంపింగ్ చేయడం ధోనీకే సాధ్యం. క్రికెట్ తో పాటు వ్యాపార రంగంలోనూ ధోనీ విజయకేతనం ఎగురవేశాడు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పెట్టుబడుల గురించి ఆయన ఎన్నో విలువైన విషయాలు వెల్లడించారు. మహేంద్ర సింగ్ ధోనీ చెప్పిన విషయాల్లోకి వెళితే.. పెట్టుబడి దారులు లాభం కోసం తొందరపడకూడదు. స్థిరమైన పెట్టుబడి మార్గాలను ఎంచుకోవాలి. తక్కువ రిస్కు ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటే కాలక్రమీణా మంచి రాబడిని ఇచ్చే అవకాశం ఉంటుంది. త్వరిత లాభాల కోసం ప్రమాదకరమైన వాటిలో డబ్బులను జమ చేయవద్దు. ముఖ్యంగా మార్కెట్ పరిస్థితులను బట్టి అవసరమైన మార్పులు చేసుకుంటూ వెళ్లాలి. త్వరగా అధిక లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరమని ధోనీ చెప్పాడు. ఆయన ఉద్దేశంలో సరైన మార్గాల్లో పెట్టుబడి పెడితే మీ డబ్బు ఎక్కడికీ పోదు. పైగా మీకు మంచి ఫలితాలను అందిస్తుంది. మీ లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడులు ఎంపిక చేసుకోవడం, వాటిని నిర్వహించడం చాలా ముఖ్యం. ప్రతి దానికి అనుకూల, ప్రతికూల పరిస్థితులు ఉంటాయి. ఎక్కువ రాబడిని, బహుమతులను కోరుకుంటే ప్రమాదం కూడా ఎక్కువగానే ఉంటుంది. క్రికెట్ తో పాటు వ్యాపారంలోనూ మహేంద్ర సింగ్ ధోనీ తనదైన ముద్ర వేశాడు. వ్యాపారంలో వివిధ రంగాలకు తన పెట్టుబడులను విస్తరించాడు. టెక్నాలజీ, మొబిలిటీ, ఫిన్ టెక్, వెల్నెస్, సస్టైనబిలిటీ వంటి రంగాల్లో ఇన్వెస్ట్ చేశాడు. అలాగే వివిధ స్టార్టప్ లకు కూడా మద్దతుగా నిలిచాడు. గరుడ ఏరోస్పేస్, ఈమోటోరాడ్, టాగ్జా రహూ, ఖటాబుక్ వంటి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాడు

# మళ్లీ సీన్ రివర్స్ బంగారం ధరల్లో ఊహించని మార్పు తులం ఎంతంటే



బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి ఇది లాభదాయకం అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. కానీ, ప్రస్తుత పెళ్లిళ్ల సీజన్, వచ్చే పండుగల నేపథ్యంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి మాత్రం ఇది ఒక రకంగా చెప్పాలంటే షాకింగ్ న్యూస్ అని చెప్పవచ్చు అంటున్నారు. మరోవైపు భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం ప్రారంభం అయింది. మే 7వ తేదీ బుధవారం బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.9,847లకు చేరుకుంది. అదే క్రమంలోనే 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ. రూ.9,026లు పలుకుతోంది. ఇక,18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రు.7,385లకు అమ్ముడవుతోంది.

**పలు నగరాల్లో బంగారం ధరలు..**

చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,470 వద్ద కొనసాగుతుంది.

మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు..బొడ్డు చుట్టూ

అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,470 వద్దకు చేరింది.

ఇక ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.90,410కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,620 వద్ద కొనసాగుతుంది.

కోల్ కత్తాలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,470కు చేరింది.

బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,470 వద్ద కొనసాగుతుంది.

**వెండి ధరలు పరిశీలించినట్టయితే**


ఇకపోతే, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. దేశీయ మార్కెట్లో వెండి ధర గ్రాముకు రూ.107.80 లు కాగా, కిలో వెండి ధర రూ.1,07,800.

# ప్లేట్‌లో రోటీ లేదు అణు బాంబు వేస్తామని బెదిరిస్తున్నారు పాక్‌లో కిలో పిండి ధర ఎంత



పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. పాకిస్తాన్‌పై చర్య తీసుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్రివిధ దళాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. ఆ తర్వాత భారత సైన్యం యుద్ధానికి సన్నాహాలు ప్రారంభించింది. ఈ సన్నాహాలలో భాగంగా, యుద్ధం జరిగితే తమను తాము రక్షించుకోవడానికి, మే 7వ తేదీన దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతీకార చర్యకు భారత సైన్యం సిద్ధమవుతున్న తీరు చూసి, పాకిస్తాన్ నాయకులు, సైన్యం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అక్కడి స్థానిక ప్రజలకు వారి ప్రభుత్వంపై నమ్మకమే పోయింది. అయినప్పటికీ పాకిస్తాన్ నుండి పదే పదే అణు దాడి బెదిరింపులు వస్తున్నాయి. ఈ బెదిరింపు వెనుక చాలా కారణాలు ఉన్నాయి, ప్రధాన కారణాలలో ఒకటి పాకిస్తాన్‌కు వెళ్లే సింధు నది నీటిని భారత్ నిలిపివేసింది. రెండవ కారణం పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి యుద్ధం చేయడానికి సరిపోకపోవడం. పాకిస్తాన్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అక్కడ నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతోంది. భారతదేశంలో గోధుమ పిండి ధర సాధారణంగా రూ.40 నుండి ప్రారంభమై రూ.60-65 వరకు ఉంటుంది. దీనికి విరుద్ధంగా, పాకిస్తాన్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గోధుమ పిండి ధర ఆకాశాన్నంటుతోంది. పాకిస్తాన్ ఆన్‌లైన్ డెలివరీ కిరాణా యాప్‌లో శోధించినప్పుడు, భారతదేశానికి ఆనుకుని ఉన్న పాకిస్తాన్‌లోని లాహెూర్ నగరంలో 5 కిలోల పిండి ధర రూ. 615. అంటే కిలో గోధుమ పిండి ధర అక్షరాల రూ.123. పహల్గామ్ దాడి తర్వాత, 1960లో సంతకం చేసిన సింధు జల ఒప్పందాన్ని భారతదేశం రద్దు చేసింది. దీని కారణంగా పాకిస్తాన్‌కు వెళ్లే నీటిని భారతదేశం నిలిపివేసింది. పాకిస్తాన్ వ్యవసాయంలో 80 శాతం సింధు నది నీటితోనే సాగు చేయడం జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, ఈ నీరు ఎక్కువ కాలం నిలిచి ఉంటే, పాకిస్తాన్‌లో కరువు పరిస్థితి తలెత్తవచ్చు. పాకిస్తాన్‌లో ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు


# 20 ఏళ్ల 'భద్ర'.. ఈ హిట్ సినిమాను మిస్ చేసుకున్న ఇద్దరు స్టార్ హీరోలు



రవితేజ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది 'భద్ర'. ఈ సినిమా కథను ఇద్దరు హీరోలు వదులుకున్నారు. వాళ్లెవరంటే..రవితేజ హీరోగా బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'భద్ర'. నేటికి ఈ సినిమా విడుదలై 20ఏళ్లు పూర్తయింది రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకులను అలరించిన ఈ సినిమా కథను అల్లు అర్జున్ , ఎన్టీఆర్ ఇద్దరూ మిస్ చేసుకోవడంతో రవితేజ అకౌంట్‌లోకి వెళ్లింది."భద్ర' సినిమా కథను బోయపాటి మొదట నాకు చెప్పారు. నాకు ఆ కాన్సెప్ట్ చాలా నచ్చింది. కానీ, డేట్స్ కుదరకపోవడంతో దాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అప్పుడు ఆర్య సినిమా సెట్స్‌పై ఉంది. అది పూర్తి చేయడానికి చాలా సమయం పడుతుందని బోయపాటికి చెప్పాను. ఈ కథను దిల్‌రాజుకు చెప్పడంతో ఆయన ఈ సినిమాను నిర్మించారు. దిల్‌రాజుకు కథ చెప్పాను కాబట్టే ఆ సినిమాలో థ్యాంక్స్ కార్డు కూడా నాపేరు మీద పడింది" అని అల్లు అర్జున్ చెప్పారు. అప్పటినుంచి బోయపాటి – బన్నీ కాంబినేషన్‌లో ఎన్నో కథలు మధ్యలోనే ఆగిపోయాయి. చివరకు వీరిద్దరి కాంబోలో 'సరైనోడు' వచ్చింది.అలాగే ఈ సినిమా కథ చేయడానికి ఎన్టీఆర్‌కు కూడా కుదరకపోవడం గమనార్హం. ఈ విషయాన్నే ఆయనే స్వయంగా చెప్పారు. "భద్ర' సినిమా కథను బోయపాటి నాకు వినిపించినప్పుడు నిజంగా భయపడ్డాను. ఆయన కథ చెప్పే విధానం కూడా నన్ను భయపెట్టింది. ఆరోజు ఆయన వివరించిన తీరుకో లేదంటే కథకు నేను కనెక్ట్ కాలేకనో భద్రను వదులుకున్నాను. కానీ.. ఆ సినిమా చేయలేకపోయినందుకు ఇప్పటికీ బాధపడుతుంటాను. ఈ విషయం చెప్పడానికి నేనేం మొహమాటం పడడం లేదు" అని ఎన్టీఆర్ ఓ సందర్భంలో చెప్పారు. వీరిద్దరి కాంబినేషన్‌లో 'దమ్ము' సినిమా వచ్చి హిట్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.రవితేజ సరసన మీరా జాస్మిన్ నటించిన 'భద్ర' యూత్‌ను ఆకట్టుకుంది. ఆపదలో ఉన్న అమ్మాయిని రక్షించే యువకుడి కథగా ఇది రూపొందింది. ఈ సినిమాలోని పాటలు ఇప్పటికీ సోషల్ మీడియాలో వినిపిస్తూనే ఉన్నాయి. తెలుగులో సూపర్ హిట్ కావడంతో హిందీ, తమిళ్‌లోనూ రీమేక్ చేశారు.


# సిందూరం ఎక్కడ అని ప్రపంచం అడుగుతోంది

## పహల్గాం ఉగ్రదాడిపై అమితాబ్ బచ్చన్ భావోద్వేగ పోస్ట్



కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి ఘటన యావత్ భారతదేశాన్ని కలచివేసింది. ఈ ఘటనకు ప్రతీకారంగా పాకిస్తాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పహల్గాం ఘటన, ఆపరేషన్ సిందూర్‌లపై ఇప్పటికే పలువురు ప్రముఖ నటీనటులు స్పందించారు. తాజాగా ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "భార్యతో కలిసి వేసవి సెలవుల కోసం పహల్గాం వెళ్లిన భర్తను ఉగ్రమూక కాల్చి చంపింది.తన భర్తను చంపవద్దని ఆ భార్య ఎంతగానో ఏడుస్తూ, ప్రాధేయపడినా ఆ ఉగ్ర ఉన్మాది వినలేదు. ఆమె కళ్ల ముందే భర్తను అతి కిరాతకంగా కాల్చి చంపాడు. ఆమెను విధవరాలని చేశాడు. భర్త మరణాన్ని తట్టుకోలేని ఆ భార్య... తనను కూడా చంపేయమని అడిగినా... 'నిన్ను చంపను... వెళ్లి చెప్పుకో..' అని ఆ రాక్షసుడు అన్నాడు. నా కుమార్తెలాంటి ఆమె మానసిక స్థితి చూస్తుంటే .. 'ఆమె వద్ద చితాభస్మం ఉన్నా... సిందూరం ఎక్కడ అని ప్రపంచం అడుగుతోంది' అని మా నాన్న (హరివంశ్ రాయ్ బచ్చన్) రాసిన ఓ పద్యంలోని వాక్యం నాకు గుర్తొచ్చింది. అందుకే నేను నీకు సిందూరం ఇస్తున్నా... అపరేషన్ సిందూర్... జై హింద్... భారత సైన్యమా... ఎప్పటికీ ఆగకు... వెనకడుగు వేయకు" అంటూ  భావోద్వేగమైన ?పోస్ట్‌ను షేర్ చేశారు అమితాబ్ బచ్చన్.

## నందమూరి తారక రామారావు ఎంట్రీ



# సాయిపల్లవి గురించి ఇవి మీకు తెలుసా?



సాయిపల్లవి అసలు పేరు సాయిపల్లవి సెంథామరై కన్నన్.
తమిళనాడులో కోటగిరిలో జన్మించింది




1992 మే 9న బడగ కమ్యూనిటీలో పుట్టింది.
ఈమె ట్రైన్డ్ డ్యాన్సర్ కాదు



కస్తూరి మాన్ (2005), ధామ్ ధూమ్ (2008) సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్ గా చేసింది.
2015లో వచ్చిన మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో హీరోయిన్ అయిపోయింది




తెలుగులో ఈమె చేసిన మొదటి సినిమా ఫిదా.
ఒక్క మూవీతో టాలీవుడ్ లో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది




ప్రస్తుతం పాన్ ఇండియా మూవీ 'రామాయణ్'లో సాయిపల్లవి సీత పాత్ర చేస్తోంది.
ఇది గనక హిట్ అయితే ఈమె రేంజ్ ఎక్కడికో వెళ్లిపోవడం గ్యారంటీ



సాయిపల్లవికి పూజా కన్నన్ అనే చెల్లి ఉంది.
ఈమె గతేడాది ప్రేమ వివాహం చేసుకుంది.
పూజా గతంలో ఓ తమిళ సినిమాలో నటించింది

# అందాలతో సెగలు పుట్టిస్తున్న సాక్షి మాలిక్..



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332